



# విజయభాను





విశాఖపట్నం, ఆదివారం 27-09-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 17 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# నేడు 'వైఎస్సార్ జలకళ' పథకం ప్రారంభం

- వైఎస్సార్ జలకళ కోసం రూ.2,340 కోట్లు కేటాయింపు
- రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల మంది రైతులకు మేలు
- 5 లక్షల ఎకరాలకు ఉచిత బోర్ల ద్వారా అందనున్న సాగునీరు
- పాదయాత్రలో రైతులకు ఇచ్చిన మరో హామీ అమలు
- శాస్త్రీయంగా భూగర్భజలాల లభ్యతపై అంచనా
- క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్



అమరావతి: ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంగా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో భారీ పథకానికి శ్రీకారం చుట్టారు. తన పాదయాత్రలో బోరు బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల కష్టాలను స్వయంగా చూసిన వైఎస్ జగన్ వారికి అండగా నిలుస్తానని ఆనాడు హామీ ఇచ్చారు. సాగునీటి కోసం వేల అడుగుల లోతుతో బోరుబావులను తవ్వించుకునేందుకు రైతులు పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సి రావడం, అందుకోసం అప్పులపాలవుతున్న వైనాన్ని గమనించిన వైఎస్ జగన్ రైతులు పడుతున్న అవస్థలను పూర్తిగా తొలగించేందుకు ఇచ్చిన హామీ కార్యరూపం దాలుస్తోంది. ఆనాడు పార్టీ మేనిఫేస్టోలో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన నవరత్నాల్లో రైతులకు ఉచిత బోర్‌వెల్ పై ఇచ్చిన హామీ మేరకు ఉచిత బోరుబావుల తవ్వకం కోసం ''వైఎస్సాఆర్ జలకళ'' పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ మేరకు ఈనెల 28న ఈ పథకాన్ని క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు.

**ఈ పథకం కోసం రైతులు ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..**

రైతులు ఈ పథకం కోసం తమ పరిధిలోని గ్రామ వాలంటీర్ల ద్వారా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అలాగే ఆన్‌లైన్‌లోనూ దీనికోసం దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. రైతులు చేసుకున్న దరఖాస్తులు గ్రామ సచివాలయం స్థాయిలో వీఆర్వో పరిశీలిస్తారు. అక్కడి నుంచి డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సదరు దరఖాస్తులను భూగర్భ జలాల సర్వే కోసం ముందుగా జియోలజిస్ట్‌కు పంపుతారు. సాంకేతికంగా దానిని జియోలజీ విభాగం తరువాయి 2లో..

## ఆరాధ్య సంప్రదాయం ప్రకారం
# బాలు అంత్యక్రియలు పూర్తి



చెన్నై : పాటల పూదోటలో పుట్టి.. సుస్వర సంగీత మాలికలల్లి .. గాన సరస్వతి కంఠాని కలంకరించి .. సుమధుర గానాంభృతపు జల్లులు కురిపించిన గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం గంధర్వ లోకానికి పయనయ మయ్యారు. అశ్రునయనాల మధ్య బాలు అంత్యక్రియలు తిరువళ్ళూరు జిల్లా తామరైపాక్కం ఫాం హౌజ్‌లో నిర్వహించారు. శ్రౌతశైవ ఆరాధ్య సంప్రదాయం ప్రకారం బాలుని ఖననం చేశారు. అంతకముందు సంప్రదాయబద్ధంగా వైదిక క్రతువు పూర్తి చేశారు కుటుంబ సభ్యులు. ఇక బాలు మనకు కనిపించరు అంటుంటే అందరి హృదయాలు బరువు తరువాయి 2లో..



# బీజేపీ అజెండాను చంద్రబాబు ఫాలో అవుతున్నారు

## మంత్రి బొత్స సత్యనారాయణ



తాడేపల్లి: కులమతాల మధ్య చిచ్చుపెట్టి ప్రతిపక్ష నేత చంద్రబాబు లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. బీజేపీ అజెండాను చంద్రబాబు ఫాలో అవుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మత కల్లోలాలు సృష్టించాలని ఆయన ఆరాట పడుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఆందోళనలతో రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం ఉందా? అని ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో మంత్రి శనివారం మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ తిరుమలలో ఎంతో దైవభక్తితో ఉన్నారని పేర్కొన్నారు. కావాలని డిక్లరేషన్‌పై వివాదం సృష్టించారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేరారు. ఆ వివాదం వల్ల ప్రజలకు ఏం ఉపయోగమని అన్నారు. టీడీపీ మాటలకు తరువాయి 2లో..

## భాజపా జాతీయ కార్యవర్గంలోకి
# తెలుగు మహిళలు

### జాతీయ ఉపాధ్యక్షురాలిగా డీకే అరుణ
### జాతీయ ప్రధాన కార్యదర్శిగా పురంధేశ్వరి



దిల్లీ: భారతీయ జనతా పార్టీ (భాజపా) తన జాతీయ నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన డీకే అరుణ, పురందేశ్వరిలకు చోటు దక్కింది. తెలంగాణకు చెందిన డీకే అరుణను జాతీయ ఉపాధ్యక్షు రాలిగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షు డు జేపీ నడ్డా నియమించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా పురందేశ్వరిని నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడ గా నియమితు లయ్యారు.

ఏపీకి చెందిన సత్యకుమార్ జాతీయ కార్యదర్శిగా యథావిధిగా కొనసాగను న్నారు. మొత్తం 12 మందిని జాతీయ ఉపాధ్యక్షులుగా, తరువాయి 2లో..

# శ్రీలంక ప్రధానితో మోదీ కీలక చర్చలు

## పలు అభివృద్ధి ప్రాజెక్టులపై ఒప్పందాలు



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ శ్రీలంక ప్రధానమంత్రి మహీంద రాజపక్సతో శనివారం ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరు దేశాల అభ్యున్నతికి కీలక చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య బౌద్ధ సంస్కృతిని ప్రోత్సహించుకునేందుకు శ్రీలంకకు భారత్ 15 మిలియన్ డాలర్లు అందించనుంది. బౌద్ధ మఠాల పునరుద్ధరణ, ఇరు దేశాల మధ్య బౌద్ధ సంస్కృతి అభివృద్ధి, బౌద్ధ మతాధికారుల మద్దతుకు తరువాయి 2లో..

# ఏపీలో ఒక్కరోజే 9125 మంది రికవరీ

## కొత్తగా 7293 కేసులు, 57 మంది మృతి

అమరావతి: కరోనా నియంత్రణ చర్యల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్యశాఖ వేల సంఖ్యలో నిర్ధారణ పరీక్షలు చేస్తోంది. గత 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా 75,990 మందికి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా.. 7293 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 6,68,751 కు చేరింది. వైరస్ బాధితుల్లో కొత్తగా 9,125 మంది కోలుకున్నారు. ఇప్పటివరకు కోలుకున్నవారి మొత్తం సంఖ్య 5,97,294. ప్రస్తుతం రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 65,794. కోవిడ్‌బారిన పడ్డవారిలో తాజాగా 57 మంది ప్రాణాలు విడువడంతో ఆ మొత్తం సంఖ్య 5663 కి చేరింది. ఈమేరకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ శనివారం హెల్త్ బులెటిన్‌లో పేర్కొంది. తాజాగా చేసిన పరీక్షల్లో 36,618 ట్రూనాట్ పద్ధతిలో, 36,372 ర్యాపిడ్ టెస్టింగ్ పద్ధతిలో చేశామని తెలిపింది. ఇప్పటివరకు మొత్తం 55,23,786 నమూనాలు పరీక్షించామని వెల్లడించింది.






# అంతర్జాతీయ పర్యాటక హబ్ గా ఆంధ్రప్రదేశ్

## పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తగిన వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. పొడవైన సముద్రతీరం, సుందరమైన బీచ్ లు, అడవులు, కొండలు విహారస్థలాలు, దేవాలయాలు ఉన్నాయన్నారు. వీటన్నింటినీ ఉపయోగించుకొని ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, టెంపుల్ టూరిజం లో పెట్టుబడులను ఆహ్వానించవచ్చు అన్నారు. వివిధ పర్యాటక ప్రదేశాలలో 12 స్టార్ హొటళ్లను ప్రైవేట్ పబ్లిక్ భాగస్వామ్యంలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు ఇప్పటికే టూరిజం ఫెస్టివల్స్ ఏర్పాటు చేస్తున్నామని రానున్న కాలంలో మరిన్ని ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. నదులు, సరస్సులు, రిజర్వాయర్లలో సురక్షిత బోటు విహారం కొరకు 9 కమాండ్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామన్నారు. పర్యాటక ప్రదేశాలలో మరింత అభివృద్ధి చేయడం, టూరిజం యాప్ ద్వారా అవగాహన కల్పిస్తూ యాత్రికులను ఆకర్షించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కరోనా రాష్ట్రంలో పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపించింది అన్నారు. కరోనా వైరస్ తగ్గుముఖం పట్టి నందున ఇప్పుడిప్పుడే పర్యాటక రంగాన్ని మామూలు స్థితికి తీసుకు వస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో 30 శాతం దేశాలుల పర్యాటక రంగం పైన ఆధారపడి ఉన్నాయని, మన దేశంలో కూడా కేరళ, గోవా వంటి రాష్ట్రాలు పర్యాటకరంగం ద్వారా ఎక్కువగా ఆదాయం పొందుతున్నాయని వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రంలో వివిధ టూరిజం ప్రాజెక్టులను తరువాయి 2లో..

# శేషగిరి జీవితం అనేక మందికి ఆదర్శం

**సంతాపసభలో పిఆర్‌టియు, డీహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు డి.జి.నాద్, యమ్.అప్పలరాజు**



నర్సీపట్నం : శేషగిరి జీవితం ఇతర ఉపాధ్యాయులకు ఎంతో ఆదర్శమని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కొనియాడారు రోలుగుంట మండలం బుచ్చెంపేట పాఠశాల ఉపాధ్యాయులు మంగళగిరి శేషగిరిరావు ఇటీవల గుండెపోటుతో మరణించారు నర్సీపట్నం గోపన్న వీధిలో ఆయనకు సంతాప సభను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పిఆర్టియు నాయకుడి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి యమ్ అప్పలరాజు తదితరులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. పిల్లలను చదువు విషయంలో తీర్చిదిద్దడంలో ఎంతో శ్రద్ధ కనబరిచే వారని అన్నారు.దీంతో పాటు సమాజ శ్రేయస్సు కోసం అతను శ్రమించే వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో భారీగా ఇతర సంఘాల నాయకులు హాజరై నివాళులర్పించారు. ప్రభుత్వపరంగా కుటుంబానికి రావాల్సిన సహాయాన్ని ఉద్యోగాన్ని అందించేందుకు కృషి చేస్తామని కుటుంబానికి హామీ ఇచ్చారు. తమ సానుభూతిని కుటుంబానికి తెలియజేశారు.

# లాక్‌డౌన్ పాక్షికంగా సడలింపు

**చేపలు, మాంసాహార దుకాణాలు, మార్కెట్లకు అనుమతి లేదు**

శ్రీకాకుళం : ఆదివారం పాలిసెట్ పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా శ్రీకాకుళం పట్టణంలో లాక్ డౌన్ పాక్షికంగా సడలింపు ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జె నివాస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం పట్టణంలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఆదివారం రోజున కూడా లాక్ డౌన్ విధించిన సంగతి తెలిసిందే. అయితే ఆదివారం పాలి పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా అధిక సంఖ్యలో అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. అభ్యర్థులకు ఆహార పానీయాలు, పరీక్షలకు సంబంధించిన పరికరాలు అవసరమయ్యే అవకాశం ఉందని, వాటికి ఇబ్బందులు తలెత్తకుండా లాక్ డౌన్ కు సడలింపు ఇచ్చామన్నారు. అభ్యర్థులు దేనికి ఇబ్బందులకు గురి కారాదని ప్రశాంతంగా పరీక్షలు రాసి సంతోషంగా వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. పాక్షికంగా సడలింపు ఇచ్చినప్పటికీ చేపలు, మాంసాహారానికి సంబంధించిన దుకాణాలు, మార్కెట్లకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. హోటళ్లు, ఇతర దుకాణాలు అనుమతించటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

# డైట్ పరీక్షలు వాయిదా

**డి.ఇ.ఓ చంద్రకళ**

శ్రీకాకుళం : ఈ నెల 28వ తేదీ నుండి జరగవలసిన డైట్ పరీక్షలు వాయిదాపడినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.చంద్రకళ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2018-20 సంవత్సరం వారికి గతంలో పరీక్ష వ్రాసి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రథమ సంవత్సరం పరీక్షలు ఈ నెల 28 నుండి అక్టోబర్ 5 వరకు జరగవలసి ఉంది. కరోనా నేపద్యంలో పరీక్షలు వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు మళ్ళీ ఎప్పుడు జరిగేది తెలియ జేయడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

# జూట్ మిల్లు కార్మికుల అక్రమ అరెస్టులకు సిఐటియు ఖండన

విశాఖపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్లును అక్రమలాకౌట్ విధించి 11 ఏళ్లు దాటింది. 6500 కుటుంబాల ఉసురుపోసుకున్న యాజమాన్యం కార్మికులకు చట్టప్రకారం చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వకుండానే యంత్రాలు తరలించుకుపోవాలనే కుట్రలను చేస్తున్నది. 4 కార్మిక సంఘాలు (సిఐటియు మినహా) యాజమాన్యానికి కొమ్ముకాయడం, ప్రభుత్వం యాజమాన్య అనుకూలవైఖరి తీసుకోవడంతో మిల్లు యాజమాన్యం యంత్రాలను తరలించుకుపోవడానికి సిద్ధమైంది. ఈ చర్యలకు నిరసనగా నేడు చిట్టివలస జ్యూట్‌మిల్లు వద్ద నిరసన చేస్తున్న సిఐటియు నాయకులు, జూట్ కార్మికులను అక్రమ అరెస్టులు చేయడాన్ని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

కార్మికులందరికీ పరిహారం చెల్లింపు పూర్తయ్యేవరకు మిల్లులోని మిషనరీని ఎట్టిపరిస్థితుల్లో తరలించడానికి వీల్లేదని సిఐటియు డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం, 4 కార్మిక సంఘాలు స్థానిక మినిష్టర్‌తో కలిసి యాజమాన్యంతో రెండుసార్లు ద్రోహపూరిత ఒప్పందాలు చేసుకొని కార్మికులకు తీరని ద్రోహం చేశారు. చట్టప్రకారం కార్మికులకు రావల్సిన 500 కోట్లు పరిహారం ఇవ్వాల్సి వున్నా యాజమాన్యానికే ప్రభుత్వం కొమ్ము కాయడం చాలదన్నట్లు, నేడు మిల్లులో సామాన్లు తరలించుకుపోయి, భూములన్నీ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి దారులను సులభం చేస్తోంది. మంత్రిగారు ఆఘమేఘాల మీద యాజమాన్యంతో లాలూచీపడి ఈ దుర్మార్గపు ఒప్పందం చేయించారు. కార్మికుల కడుపులు కొట్టైనా మిల్లును మూసేయడానికి మంత్రిగారు తొందరపడ్డారు. మిల్లు బకాయిలను నెల రోజుల్లో ఇప్పిస్తానన్న మంత్రిగారు, నేడు సామాన్లు తరలింపుకు మార్గాన్ని చూపించారు.

కాబట్టి జూట్‌మిల్లు కార్మికుల జీవితాలతో చెలగాటమాడకుండా వారికి రావల్సిన బకాయిలు చెల్లించాలని, దీనిపై పోరాడుతున్న సిఐటియు నాయకులు, జూట్ కార్మికులపై నిర్బంధాన్ని ఆపాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

# మహాత్మాగాంధీ స్ఫూర్తితో 91 ఏళ్ల వయసులో కూడా సేవా కార్యక్రమాలు



విశాఖపట్నం : వివేకానంద ఆశ్రమంలోని.. వృద్ధులకు, పేదలకు.. ప్రతివారం.. వస్త్రాలు, తినుబండారాలు, ఆహారపదార్థాలు, భోజనాలు అందజేత జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో..ఆయన 91 ఏళ్ల వయసులో కూడా వృద్ధుల కోసం, పేదల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన పేరు ఆకులు చెల్లారాం.. ప్రస్తుతం గురుద్వారా సమీపంలో నివాసం ఉంటున్నారు..ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు ఇద్దరు కోడళ్ళ కూడా ఆయన సేవా కార్యక్రమాలకు సాయం అందించడం విశేషం 1947లో మహాత్మా గాంధీ విశాఖ వచ్చారు. మహాత్మా గాంధీనీ చూసి చల్లా రామ్ ఎంతగానో సంతోషపడ్డారు. గాంధీ మాటలు ఆయనలో స్ఫూర్తిని నింపాయి. ఆ నాటి నుంచి నేటి వరకు.. పేదల కోసం సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. విశాఖ వన్టౌన్లో ఉన్న వివేకానంద అనాధ వృద్ధాశ్రమానికి ఆయన ప్రతీ వారం వస్తారు. ఆశ్రమంలోని ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు, పేదల కోసం.. ఆయన వస్త్రాలు, ఆహార పదార్థాలు, భోజనాలు తీసుకువచ్చి వారికి అందజేస్తారు. వారితో కాసేపు ఆప్యాయంగా కూర్చుని మాట్లాడుతారు. ప్రతివారం మర్చిపోకుండా ఆశ్రమానికి వస్తుంటారు. ఇంతలా సేవా కార్యక్రమాలు నిర్వహించినా ఆయన పేరును గోప్యంగా ఉంచాలని ఎవరికీ చెప్పొద్దని అంటుంటారు..

# ప్రశాంతంగా ముగిసిన గ్రామ/వార్డు సెక్రటేరియట్ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ జె.నివాస్**

శ్రీకాకుళం : గ్రామ/వార్డు సెక్రటేరియట్ నియామక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. ఈ నెల 20 నుండి 26 వ తేదీవరకు 14 రకాల పోస్టులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, శనివారంతో ఈ పరీక్షల నిర్వహణ ముగిసిందని తెలిపారు. శనివారం మధ్యాహ్నం నిర్వహించిన ఏనిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ పోస్టునకు 97 శాతం మంది హాజరైనట్లు తెలిపారు. ఇది ఒక (1) పరీక్షా కేంద్రంలో జరిగిందని, మొత్తం 143 మంది అభ్యర్థులకు గాను 138 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయినారని, అయిదుగురు అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. కోవిడ్ పేషెంట్లు ఎవ్వరూ ఈ పరీక్షకు హాజరయిన వారిలో లేరని తెలిపారు.

# సమ్మెదలో దళిత కుటుంబంపై వేధింపులు

**- అక్రమంగా నివాస గుడిసె తొలగింపు**

**- తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన దంపతులు**



దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి పంచాయితీ శివారు సమ్మెద గ్రామానికి చెందిన దళిత కుటుంబంపై అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు వేధింపులకు గురిచేస్తున్నారని దళిత కుటుంబానికి చెందిన దండ పైడయ్య, పైడమ్మ దంపతులు శనివారం డిప్యూటీ తహసీల్దార్ బి. అరుణ్ చంద్ కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో 60 ఏళ్లుగా నివాసం ఉంటున్న స్థలాన్ని ఖాళీ చేయించాలి అన్న ఉద్దేశ్యంతో గ్రామ వాలంటీర్, శ్రీను మాస్టారు కక్ష కట్టి, వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా గుడిసెను తొలగించడంతో పాటు నా కుటుంబంపై దౌర్జన్యం చేసి, మమ్ములను చంపుతామని బెదిరిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మమ్మలను గ్రామం నుంచి వెళ్ళగొట్టాలని తరుచూ మాతో గొడవలకు ఇతరులను పురుగొల్పుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు గ్రామంలో వీరినుంచి ప్రాణహాని ఉందని, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని పైడయ్య, పైడమ్మ దంపతులు కోరారు.



# విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ పోస్టులకు 68 శాతం హాజరు

శ్రీకాకుళం : విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ పోస్టు ప్రవేశ పరీక్షలకు 68 శాతం అభ్యర్థులు హాజరయినట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. జిల్లాలో శనివారం ఉదయం విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ పోస్టు ప్రవేశ పరీక్షలు రెండు కేంద్రాలలో జరిగాయి. 314 మంది అభ్యర్థులకు గాను 213 మంది అభ్యర్థులు హాజరైనారని 101 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. 68 శాతం హాజరయినారని, పరీక్షలు వ్రాసిన వారిలో కరోనా పేషెంట్లు ఎవ్వరూ లేరని కలెక్టర్ తెలిపారు.

# రైతులకు ఉపయోగపడే పరిశోధనలు చేపట్టాలి

**వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్**



శ్రీకాకుళం : జిల్లాలోని రైతులకు ఉపయోగపడే పరిశోధనలను శాస్త్రవేత్తలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్ శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం ఉదయం రాగోలులోని వ్యవసాయ పరిశోధన క్షేత్రంతో పాటు పలు మండలాల్లోని పంటల స్థితిగతులను సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ భూములకు అనువైన వరి పంటలను రైతులకు సూచించాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడులను ఇచ్చే పంటలపై దృష్టిని సారించాలని చెప్పారు. చీడపీడలను తట్టుకునే వరి వంగడాలను రైతులు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రైతులు మరియు మిల్లర్లస్థాయిలో ఆమోద యోగ్యమైన వరి రకాలు రైతులు పండించుకునేలా చూడాలని సూచించారు. అనంతరం ఉల్లికోడు, సుడిదోమపై పరిశోధన క్షేత్రాలను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్, వ్యవసాయ పరిశోధన అధికారి పి.వి.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్, డా. యస్.వి.యస్.నేతాజీ, శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## నేడు 'వైఎస్సార్ జలకళ' పథకం ప్రారంభం

పరిశీలించి అనుమతి ఇవ్వగానే డ్వామా అసిస్టెంట్ పిడి సదరు దరఖాస్తుకు పరిపాలనా అనుమతి ఇస్తారు. సదరు అనుమతి అనంతరం కాంట్రాక్టర్ డ్రిల్లింగ్ సైట్ లో బోరుబావులను తవ్వుతారు. బోరుబావుల సక్సెస్ శాతంను బట్టి కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపులు జరుపుతారు. పారదర్శకత కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్.. 'వైఎస్సాఆర్ జలకళ పథకం' కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేసింది. ఆ సాఫ్ట్‌వేర్ ద్వారా రైతులు దరఖాస్తు చేసుకున్న తరువాత నుంచి దానికి అనుమతులు ఇవ్వడం, బోర్ బావి తవ్వకం, కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించడం వరకు అత్యంత పారదర్శకతతో, నిర్ణీత సమయంలోనే ప్రక్రియను పూర్తి చేస్తారు. ప్రతి దశలోనూ దరఖాస్తు చేసుకున్న రైతుకు తన దరఖాస్తుకు సంబంధించిన వివరాలు ఎస్‌ఎస్‌ఎంల ద్వారా పంపిస్తారు. అలాగే ఆన్‌లైన్ ద్వారా కూడా తన దరఖాస్తు ఏ దశలో వుందో రైతు తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. ఏ రోజు రైతు పొలంలో బోర్ డ్రిల్లింగ్ చేస్తారో అది కూడా అటు రైతు ఫోన్‌కు ఎస్‌ఎంఎస్ ద్వారా, ఇటు వాలంటీర్ల ద్వారా కూడా సమాచారం అందిస్తారు. ఒకవేళ మొదటిసారి బోర్ డ్రిల్లింగ్ లో నీరు పడక విఫలం అయితే, మరోసారి బోర్ కోసం నిపుణుడైన జియోలజిస్ట్ నిర్ధేశించిన ప్రాంతంలో డ్రిల్లింగ్ చేసేందుకు అవకాశం కల్పించారు.

**రైతుల కోసం మరో అడుగు ముందుకు: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంతో పాటు, ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి అన్న విషయాన్ని ఆచరణలో చూపుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నదాతల కోసం వైఎస్సాఆర్ జలకళ పథకాన్ని ప్రారంభిస్తున్నారని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం మొత్తం రూ.2,340 కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల ఉచిత బోరు బావులను తవ్వడం ద్వారా దాదాపు 3 లక్షల మంది రైతులకు మేలు చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ పథకం కింద 5 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందుతుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కమాండ్, నాన్ కమాండ్ ఏరియాల్లో ఎక్కడైతే భూగర్భ జలాలు వినియోగానికి అనువుగా వుంటాయో ఆ ప్రాంతాల్లో 'వైఎస్సాఆర్ జలకళ' కార్యక్రమాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో వున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని, ఎక్కడైతే భూగర్భ జలాలు అందుబాటులో వుంటాయో అక్కడే బోరుబావులు తవ్వేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.

పొలాల్లో హైడ్రో జియోలాజికల్, జియో గ్రాఫికల్ సర్వే ద్వారా శాస్త్రీయంగా ఎక్కడ బోరుబావులను తవ్వాలో నిపుణులు గుర్తించిన తరువాతే వాటికి అనుమతి ఇస్తున్నామని తెలిపారు. అలాగే సంబంధిత జియోలజిస్ట్ నిర్ధేశించిన లోతులో మాత్రమే బోరు బావుల తవ్వకం జరుగుతుందని అన్నారు. ఈ పథకం కింద తవ్వే ప్రతి బోరుబావికి జియో ట్యాగింగ్ చేస్తామని, అదే క్రమంలో భూగర్భజలాలు ఎప్పటికప్పుడు రీచార్జ్ అయ్యేలా వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను కూడా కొనసాగిస్తామని తెలిపారు. పర్యావరణానికి నష్టం జరగకుండా, భూగర్భజలాలు అడిగంటి పోకుండా శాస్త్రీయ పద్దతుల్లో బోరుబావుల తవ్వకం జరుగుతుందని, దీనివల్ల రైతుకు కూడా బోర్లు వేసిన కొద్దిరోజులకే బోర్లు అడిగంటి పోవడం, తరువాత మరోసారి బోర్లు వేసుకునేందుకు వ్యయం చేయాల్సిన అవసరం వుందని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు.

## భాజపా జాతీయ కార్యవర్గంలోకి తెలుగు మహిళలు

8 మందిని జాతీయ ప్రధాన కార్యదర్శులుగా, ముగ్గురు జాయింట్ జనరల్ సెక్రటరీలుగా జేపీ నడ్డా నియమించారు. జాతీయ కార్యదర్శులుగా 13 మందికి అవకాశం ఇచ్చారు. జాతీయ అధికార ప్రతినిధులుగా 23 మందికి స్థానం కల్పించారు. వీటితో పాటు భాజపాకు చెందిన ఇతర విభాగాలకు అధ్యక్షులను, ఇన్‌ఛార్జులను నియమించారు. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

వీరికి దక్కని చోటు

తాజాగా ప్రకటించిన జాతీయ కార్యవర్గంలో నలుగురు తెలుగువాళ్లకు చోటు దక్కింది. అయితే గతంలో ప్రధాన కార్యదర్శులుగా ఉన్న మురళీధర్ రావు, రాంమాధవ్‌ను పేర్లను ప్రస్తుత జాబితా నుంచి తప్పించారు. కొన్ని రోజులుగా వీరికి ప్రధాన కార్యదర్శి పదవులు ఇవ్వకపోవచ్చనే ఊహాగానాలు వినిపిస్తూ వచ్చాయి. అందుకు తగినట్లే తాజా మార్పులు సంతరించుకున్నాయి. మరోవైపు పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న జీవీఎల్ నర్సింహారావు పేరునూ అధికార ప్రతినిధుల జాబితా నుంచి తప్పించారు. ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా జీవీఎల్ ఉన్నారు.

మంత్రివర్గంలోనూ మార్పులు?

భాజపా తన జాతీయ నూతన కార్యవర్గంలో పలువురి పేర్లు తప్పించి కొత్త వారికి స్థానం కల్పించింది. రాష్ట్రాల వారీగా వ్యూహాత్మకంగా ఈ పేర్లను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ పరంగా మార్పులు చేసిన భాజపా.. మంత్రివర్గంలోనూ మార్పులు చేసే అవకాశం ఉందని సమాచారం. పార్టీ పదవుల నుంచి తప్పించిన వారికి మంత్రివర్గంలో చోటు కల్పించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే ఈ మార్పులు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## బీజేపీ అజెండాను చంద్రబాబు ఫాలో అవుతున్నారు

స్పందించాల్సిన అవసరం సీఎం జగన్‌కు లేదని స్పష్టం చేశారు.

విశాఖ ప్రజలపై చంద్రబాబుకు ఎందుకంత ద్వేషమని మంత్రి మండిపడ్డారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందొద్దని చంద్రబాబు కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. అమరావతి కుంభకోణం నిరూపించాలంటూనే, విచారణ ఆపాలని టీడీపీ కోర్టుకి వెళ్తోందని మంత్రి గుర్తు చేశారు. విశాఖను పరిపాలన రాజధాని చేస్తామంటే విషప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. విశాఖ అభివృద్ధి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే జరిగిందని తెలిపారు. పచ్చ పార్టీ నేతలు విశాఖకు వచ్చే పెట్టుబడులపై తప్పుడు ప్రచారం చేశారని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని గతంలో దోచుకున్నారని ఆరోపించారు. గంటకొకటి మాట్లాడే రఘురామ కృష్ణంరాజు వ్యాఖ్యలపై స్పందించాల్సిన అవసరం లేదని మంత్రి బొత్స వ్యాఖ్యానించారు. దేవాలయాలపై దాడులు, దొంగతనాలు వెనుక ఎవరున్నా పట్టుకుని శిక్షిస్తామని చెప్పారు. తప్పు చేసినవారు శిక్ష అనుభవించక తప్పదని మంత్రి హెచ్చరించారు. సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఎలా స్పందించిందనేది ముఖ్యమని చెప్పారు. 'నాకు మాత్రం ఈ దాడుల వెనుక టీడీపీ ఉంది అనిపిస్తోంది. డీజీపీని కూడా ఆ కోణంలో విచారించాలని కోరాం. టీడీపీ హయాంలో పంచభూతాలను పంచుకుతిన్నారు. తప్పు చేయకపోతే కోర్టుకు వెళ్లి స్టేలు ఎందుకు తెచ్చుకున్నారు' అని మంత్రి సూటిగా ప్రశ్నించారు.

## ఆరాధ్య సంప్రదాయం ప్రకారం బాలు అంత్యక్రియలు పూర్తి

ఎక్కిపోతున్నాయి. భౌతికంగా బాలు మన మధ్య లేకపోయిన పాట రూపంలో ప్రపంచమంతటా ఆయన అందరి మనసులలో చిరస్థాయిగా నిలిచి ఉంటారనేది అక్షరసత్యం. కరోనా కారణంగా ఎంజీఎం ఆసుపత్రిలో చేరిన బాలు చికిత్స పొందుతూ కన్నుమూసారు . సెప్టెంబర్ 25 మధ్యాహ్నం 1.04ని.లకు ఎస్పీబీ తుది శ్వాస విడిచారు. ఆయన మృతి యావత్ సినీ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. బాలు పార్థీవ దేహాన్ని ముందుగా ఆయన కుమారుడు చరణ్ ఇంటికి తరలించగా, అక్కడకు అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండడంతో రాత్రి 8గంటల ప్రాంతంలో ఫాంహౌజ్‌కు తరలించారు. ఫాం హౌజ్‌కు అభిమాన సంద్రం పోటెత్తింది. ముందుగా అభిమానులకు అనుమతినివ్వని పోలీసులు వారి ప్రేమని గుర్తించి భౌతిక దూరం పాటిస్తూ చివరి చూపు చూసేందుకు అనుమతినిచ్చారు. శివసాయుధ్యం పొందిన బాలుని చివరి చూపు చూసుకునేందుకు బంధువులు, ప్రముఖులు, అభిమానులు పోటెత్తారు. ఆయన భౌతిక దేహాన్ని చూసి ప్రతి ఒక్కరు కన్నీరు మున్నీరయ్యారు. ఫాం హౌజ్ పరిసరాలన్నీ బాలు అభిమానులతో జన సంద్రంగా మారింది. తిరువళ్లూరు జిల్లా తామరపాక్కంలోని ఎస్పీబీ గార్డెన్స్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. ఎస్పీ బాలు అంత్యక్రియలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు.ఇక సినీ సెలబ్రిటీలు దేవి శ్రీ ప్రసాద్, భారతీరాజా, మనో, సీనియర్ నటుడు అర్జున్, హీరో విజయ్ తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నట్టు తెలుస్తుంది. హీరో అర్జున్ ..బాలుకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని భాషలకు చెందిన ప్రముఖులు దీనిపై గట్టిగా మాట్లాడాలని అర్జున్ పేర్కొన్నారు.

## అంతర్జాతీయ పర్యాటక హబ్ గా ఆంధ్ర ప్రదేశ్

పబ్లిక్ ప్రైవేటు పార్ట్నర్ షిప్ లో అభివృద్ధి చేసేందుకు పథకాలను, ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. విశాఖ నగరం, జిల్లాలో పర్యాటక ప్రాంతాల సందర్శన రంగంలో అభివృద్ధి చేయడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని గుర్తించామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల సందర్శన, యాత్రా స్థలాల సందర్శన, విహారస్థలాలు చారిత్రక ప్రదేశాలు హస్తకళల విభాగాలను కలిపి ఒక ప్యాకేజీ గా చేస్తామని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. ఈ సమావేశంలో టూరిజం శాఖ రీజనల్ డైరెక్టర్ రాంప్రసాద్, డి.వి.ఎం.ప్రసాద్ రెడ్డి, టి.ఐ.ఓ. పూర్ణిమా దేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంక ప్రధానితో మోదీ కీలక చర్చలు

శ్రీలంక ఆ డబ్బును వినియోగించనుంది. పొరుగుదేశం 1.1 బిలియన్ డాలర్ల అభ్యర్థనపై భారత్ ప్రస్తుతం చర్చలు జరుపుతోంది. శిఖరాగ్ర సమావేశంలో ప్రధానులిద్దరు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై సైతం చర్చించారు. రానున్న ఐదేళ్లలో చేపట్టబోయే పలు అభివృద్ధి ప్రాజెక్టులపై ఓ అంగీకారానికి వచ్చాయి. ఇరు దేశాల మధ్య విమాన రాకపోకలను భారత్ ప్రతిపాదించింది. కొలంబోలో పలు భారతీయ ఉత్పత్తుల దిగుమతిపై తాత్కాలిక ఆంక్షలను సడలిస్తారని ఆశిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. పొరుగు దేశంతో సత్సంబంధాలకు భారత్ ఎంతో ప్రాముఖ్యత ఇస్తుందని ఈసందర్భంగా మోదీ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం ఎన్నో ఏళ్ల నాటిదని ఈసందర్భంగా పునరుద్ఘాటించారు. భారత్-శ్రీలంక మధ్య సంబంధం వేల ఏళ్ల క్రితం నాటిది. రెండు దేశాల మధ్య సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాం' అని ప్రధాని అన్నారు. శ్రీలంక తమిళుల సమస్యను పరిశీలించాలని ఈసందర్భంగా రాజపక్సను కోరారు.

## ఉత్తమ జానపద గాయకుడిని సత్కరించిన కెకె.రాజు



సీతమ్మధార : గత నెల 22 న ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ జానపద గీతాల పోటీలలో మన విశాఖపట్నం సీతంపేటకు చెందిన మూడడ్ల ఉమామహేశ్వరరావు మొదటి బహుమతి అందుకున్నారు.

ఈ సందర్భంగా శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ సమన్వయ కర్త కె.కె.రాజు ఆయనను అభినం దించి, సాలువాతో సత్కరించి ప్రశంసాపత్రాన్ని అంద జేశారు.

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో జరిగిన జానపదగీతాల పోటీల్లో మన విశాఖ వాసి అయిన ఉమా మహేశ్వరరావు కి మొదటి బహుమతి రావటం మనకెంతో గర్వకారణం అని కొనియాడారు.

## శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ వైస్సార్సీపీ కు మద్దతు తెలిపిన శుభ సందర్భంగా కే ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,32వ వార్డ్ వైస్సార్సీపీ నాయకుడు డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో వార్డ్ కార్యకర్తలు, శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో వాసుపల్లిగణేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ డైనమిక్ ముఖ్యమంత్రి జగన్ వల్లే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. కందుల నాగరాజు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై, నిబద్ధతతో పనిచేసే వాసుపల్లికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియచేసారు.క్లిష్ట సమయంలో, ఆర్థిక లోటుతో ఉన్న రాష్ట్రాన్నిసమర్థ నాయకత్వంతో ముఖ్యమంత్రి జగన్ ముందుకు తీసుకెళ్తున్నారని కందుల కొనియాడారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేస్తున్న ముఖ్యమంత్రి దేశంలో జగన్ ఒక్కరేనన్నారు. కందుల నాగరాజుతో పాటు వాసుపల్లి బంగారమ్మ,అనురాధ, దుర్గ, హేమ లత, చిట్టమ్మ, ఊర్వశి, అప్పలకొండ, ఉమా, కేదార్ నాథ్, బదరీనాథ్, శ్రీనివాస్, సుమంత్ తదితరులు కూడా వాసుపల్లి ని కలిసి అభినందనలు తెలిపారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

భీమునిపట్నం : కీటిన్ పేట, బ్యాంక్ కాలనీ లో ఉన్న ది సన్ స్కూల్‌లో నేడు 19వ మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం అనగా ఈ రోజు ఉదయం 7.30 నుండి 12గంటల వరకు జరగబోయే ఈ రక్తదాన శిబిరం ఎ.ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్, హెటల్ బ్లిస్ సౌజన్యంతో,భీమిలి ప్రెస్ క్లబ్,భీమిలి పోలీస్ శాఖ, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్, లయన్స్ క్లబ్ భీమిలి కోస్ట్, వుయ్ కేర్ యు, పీపుల్స్ ఫవర్,మాతృభూమి ఫౌండేషన్,వృక్ష ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కోవిడ్ కారణంగా సామాజిక దూరం పాటిస్తూ,తగిన జాగ్రత్తలు తీసుకుంటూ రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

## గోవాడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు ప్రత్యేక పూజలు



గోవాడ లో శ్రీదేవి, భూదేవి సమేతంగా పూజలందుకుంటున్న వెంకటేశ్వర స్వామి వారు

చోడవరం : మండలంలోని గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి తిరు వెంగల్ ఆచార్యులు తెలిపారు. ఆశ్వీయుజ శుద్ధ ఏకాదశి శ్రవణా నక్షత్రం (తిరునక్షత్రం) సందర్భంగా శనివారం (నేడు) స్వామివారికి నూతన వస్త్రాలంకరణ, పంచామృత అభిషేకాలు, అర్చనలు, తీర్థప్రసాద గోష్టి ఉంటుందని, అలాగే నక్షత్ర హెూమం పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులు పాల్గొనాలని కోరారు.

## 49వేలు దాటిన కొవిడ్ బాధితులు

విశాఖపట్నం : గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కొవిడ్ జోరు కొనసాగుతోంది. కొత్తగా 340 కేసులు నమోదయ్యాయని, దీంతో బాధితుల సంఖ్య 49వేలు దాటిందని ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ పి.వి.సుధాకర్ తెలిపారు. గత 24గంటల వ్యవధిలో కొవిడ్ ఆసుపత్రులు, కేర్‌సెంటర్లు, హెూమ్ఐసోలేషన్‌లో చికిత్స పొందుతూ 372 మంది కోలుకున్నారన్నారు.

## ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కు ఘన నివాళి



సీతమ్మధార : సుప్రసిద్ధ గాయకుడు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యంకు విశాఖ ఉత్తర నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో సంతాప సభ ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు మరియు నియోజకవర్గ పరిధిలోని గల నాయుకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ అనేక భాషల్లో వేలాది గీతాలు పాడి ఎంతోమంది ని అలరిచటమే కాకుండా ఎంతోమందిని గాయకులు గా తయారు చేసారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో బానాల శ్రీను,చల్లా ఈశ్వరవు,వి. ప్రసాద్, రెయ్యి వెంకటరమణ,నీలి రవి,అల్లు శంకరావు,కె.పి.రత్నాకర్, పైడి ప్రతాప్,స్వరూప్, వసంతల అప్పారావు, బి.గోవింద్, కె.చిన్నా, హనుమంతు,రాంబాబు, ప్రసన్న,చంద్రమౌళి, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## గాన గంధర్వుడికి గీతం నివాళి




విశాఖపట్నం : ప్రముఖ గాయకుడు ఎస్పి బాలసుబ్రహ్మణ్యం మృతి పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం లో శనివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ తెలుగు భాషలోని తీయదనాన్ని తన గాత్ర మాధుర్యంతో ఎస్పిబాలసుబ్రహ్మణ్యం ఉన్నతంగా నిలిపారని కొనియాడారు. గత ఐదు దశాబ్దాలుగా యువతను ప్రభావితం చేసిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్వరం అజరామరంగా నిలిచి భవిష్య తరాలకు సంగీత ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఎస్పీ బాలుతో తనకు గల స్వల్ప పరిచయాన్ని శ్రీభరత్ గుర్తు చేసుకున్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ పామరులకు సహితం సంగీతంలో గొప్పదనాన్ని తెలిసేలా తన గాత్ర మాధుర్యంతో బాల సుబ్రహ్మణ్యం అలరించారని తెలిపారు.

పాడుతా తీయ్యగా వంటి కార్యక్రమాలకు స్వరగురువుగా వ్యవహరించి యువగళాలను ప్రోత్సహించారని కొనియాడారు. కార్యక్రమంలో గీతం ఇని స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ కె.గౌతమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ కార్మికులకు 10వేలు ఆర్థిక సహాయం చేయాలి

### వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమానికి ఖర్చుచేయాలి

### - ఎమ్మెల్యే వెలగపూడి ఆఫీస్ వద్ద సిఐటియు ధర్నా




విశాఖపట్నం : బిల్డింగ్ కార్మికులకు కరోనా కాలానికి 10వేలు ఆర్థిక సహాయం చేయాలని, వెల్ఫేర్‌బోర్డు నిధులు కార్మికులకు ఖర్చుచేయాలని, క్లయిమ్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యే ఇళ్ళ వద్ద ధర్నాలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా విశాఖ తూర్పునియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఇంటివద్ద సిఐటియు ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా నగర ప్రధాన కార్యదర్శి బలివాడ వెంకటరావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బిల్డింగ్ కార్మికులపట్ల నిర్లక్ష్యంగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే నూతన ఇసుక విధానం పేరుతో ఆరునెలలు పనులు లేకుండా చేసారని తరువాత కరోనా వల్ల మరో ఆరునెలలు పనులు కోల్పోయా రన్నారు. పనులు కోల్పోయిన కార్మికులకు ఆర్థిక సహాయం చేసి ఆదు కోవాలని అనేక పోరాటాలు చేసినా ప్రభు త్వం పెడచెవిన పెట్టిందన్నారు. మరోవైపు వెల్ఫేర్ బోర్డులో ఉన్న సొమ్ము సుమారు 830 కోట్ల రూపాయలు డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుందన్నారు. మరోవైపున ప్రభుత్వమే సంక్షేమ పథకాలు పెడుతుంది కాబట్టి వెల్ఫేర్ బోర్డు నుండి పథకాలు ఆపేయాలని చెప్పడం దుర్మార్గమన్నారు. కార్మికుల పోరాట ఫలితంగా ఏర్పాటైన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయడానికి పూనుకున్నా యన్నారు. తక్షణమే పెండింగ్ క్లయిమ్‌లు, కార్డులు విడుదల చేయా లన్నారు. ధర్నా అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణబాబుకు వినతపత్రం అందజేసాం. అయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరి ష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా కార్మికుల పక్షాన నిలబడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మద్దిలపాలెం జోన్ అధ్యక్షులు వి.కృష్ణారావు, ఆరిలోవ కార్యదర్శి వి.నరేంద్రకుమార్, నాయకులు పి.వెంకటరావు, కె.కుమారి, గౌరి, సన్యాసిరావు, యల్లాజి, వెంకటరమణ, పోలారావు, రమణ పాల్గొన్నారు.

## బాలవికాష్ సంస్థ ద్వారా తగరపువలస లో మినరల్ వాటర్ ప్లాంట్‌కు స్థల పరిశీలన

భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం ఒకటవ వార్డు తగరపువలస మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేస్తామని, బాలవికాష్ సంస్థ ప్రోగ్రాం సహాయ కో ఆర్డినేటర్ కె.అబ్బులు, భీమిలి డైరెక్టర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా వెనుకబడిన ప్రాంతాలకి, మేమే, ప్లాంట్ కట్టి, బోరులు వేసి, ప్రజలతో కమిటీ ఏర్పాటుచేసి, ప్లాంటు నడుపుతామని, సందర్భంగా ఒకటవ వార్డు, బిజెపి, సీనియర్ నాయకులు, పంపాను శ్రీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కురాకుల శంకర్రావు మాట్లాడుతూ ఎక్కడ ఎక్కువ కుటుంబాలున్న మా వార్డులో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ముందుకొచ్చిన బాలవికాష్ సంస్థ వారిని అభినందించారు, బాలవికాష్ సంస్థ ద్వారా ఐదు, పదిలక్షలు రూపాయలు విలువగల మిషనరీను పెట్టడానికి కావసిన వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు, బాలవికాష్ సంస్థ ప్రోగ్రాం సహాయ కో ఆర్డినేటర్ కె అబ్బులు తో భీమిలి డైరెక్టర్ పీవీవీ ప్రసాద్ రావు వార్డ్ లో పర్యటించి స్థలాన్ని పరిశీలించారు.

## అర్హులకు రేషన్ కార్డులు..

# పిల్లలకు పోషకాహారం అందజేత



పోషకాహారం అందిస్తున్న దృశ్యం

గాజువాక : నియోజక వర్గం లోని జీవీఎంసీ 73వ వార్డు సింహగిరి కాలనీ-2 లో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా హై స్కూల్ పిల్లలకు బియ్యం. గుడ్లు,చెక్కిళ్లు,పోషక ఆహారాన్ని అందజేశారు. వార్డ్ సచివాలయం ఆఫీస్ నందు వార్డ్ అడ్మిన్ సెక్రటరీ కె. దేవి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వార్డు వైసీపీ అభ్యర్థిని భూపతి రాజు సుజాత పాల్గొని వారి చేతుల మీదుగా పిల్లలకు పోషకాహారం. రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి సుజాత మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద ద్వారా పిల్లలకు పోషకాహారాన్ని పంపిస్తున్నందుకు సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ పథకాలన్నింటినీ ప్రతి ఇంటికి చేరే విధంగా చేస్తున్న సచివాలయం వాలంటరీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సచివాలయం సిబ్బంది మాట్లాడుతూ (కోవిడ్-19) కారణంగా స్కూలు మూతపడిన దగ్గరనుంచి పిల్లలకు పోషకాహారం అందించాలనే మంచి సంకల్పంతో మన సీఎం జగన్ మోహన్ రెడ్డి, జగనన్న గోరుముద్ద పథకం ప్రవేశపెట్టారన్నారు. పిల్లలకు ఆహారం వారి ఇంటి వద్దకే అందించే దిశలో మా సచివాలయం, వాలంటరీ వ్యవస్థ ద్వారా అర్హులైన వారి ఇంటికి పంపించాలని ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఓ సూర్యనారాయణ, ఎస్ కె సోనీ, వరలక్ష్మి , సచివాలయం సిబ్బంది వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టివలస జూట్ మిల్ కార్మికులకు న్యాయం జరగాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



భీమునిపట్నం : చిట్టివలస జూట్ మిల్ కార్మికులకు న్యాయం జరగాలని సిఐటియు ఆధ్వర్యంలోశనివారం నిరసన కార్యక్రమం

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరావు మాట్లాడుతూ నాలుగు కార్మిక సంఘాలు ప్రభుత్వం కలిసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశారని కార్మికులు ఆమోదం లేకుండా ఎగ్రిమెంట్ జరిగిందని ఓ కార్మికులకు ఏడున్నర లక్షలు ఇవ్వవలసి ఉండగా కేవలం ఇరవై ఏడు వేల ఐదు వందలు సరిపెట్టడం అన్యాయమని దీనిని కార్మికులందరూ ప్రతిఘటించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కోరాడ రాజబాబు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు మంత్రిగా ఉన్నప్పుడు 60 కోట్ల వరకు మేనేజ్మెంట్ను ఒప్పించడం జరిగిందని అప్పటి కార్మిక సంఘాలు 120 కోట్లు డిమాండ్ చేశారని మేము అధికారం కోల్పోయిన నాలుగు కార్మిక సంఘాలు ఇప్పుడున్న మంత్రి కేవలం 25 కోట్లతో ఫైనల్ సెటిల్మెంట్ జరిగిందని ఇది కార్మికులకు ద్రోహం చేసినట్లేనని అని రాజబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎన్ మూర్త ఎస్ అప్పలనాయుడు రవ్వ నర్సింగరావు , సూరిబాబు ,సిహెచ్ అప్పారావు సురేష్ సిహెచ్ అప్పయ్యమ్మ భాగం లక్ష్మీ సంకురు భుక్త లక్ష్మీ పెద్ద ఎత్తున మహిళా కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సంఘీభావంగా టిడిపి నాయకులు ఘంటా నూకరాజు తమ్మిన సూరిబాబు పిట్ట సురేష్ గ దుంప అప్పలనాయుడు జీ ఆది బాబు దొంతుల పైడ్రాజు రవ్వ వెంకట్రావు తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షుడు డి ఎ ఎన్ రాజు జనసేన పార్టీ నాయకులు సీనియర్ కార్మికుల సంఘం నాయకులు లాకౌట్ బాధిత సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) ప్రకటన నెం. eT-West-WAT-16-2020, తేదీ. 24.09.2020

**పని పేరు:** అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ జగదల్‌పూర్ వారి పరిధిలో K.K లైను నందు మల్లిగురా (EX) - సిలక్‌జోరి (EX) సెక్షన్ మధ్య స్టేషన్స్ నందు 30.09.2021 కాలం ముగిసే వరకు పి.వే పనులు నిర్వహణ కొరకు జోనల్ కాంట్రాక్టు.

**పని విలువ సుమారు:** ₹ 2,59,54,641.57, బయానా: ₹ 2,79,800/-.

(2) ప్రకటన నెం. eT-West-WAT-17-2020, తేదీ. 24.09.2020

**పని పేరు:** అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ కిరండుల్ వారి పరిధిలో K.K లైను నందు సిలక్‌జోరి (IN) - కిరండుల్ (IN) సెక్షన్ మధ్య స్టేషన్స్ నందు 30.09.2021 కాలం ముగిసే వరకు పి.వే పనులు నిర్వహణ కొరకు జోనల్ కాంట్రాక్టు.

**పని విలువ సుమారు:** ₹ 2,49,58,477.44, బయానా: ₹ 2,74,800/-.

పని పూర్తి చేయు కాలం: (రెండు టెండర్ల కొరకు) 30.09.2021 కాలం ముగిసే వరకు.

టెండరు ముగింపు తేదీ & సమయం (రెండు టెండర్ల కొరకు): 29.10.2020న 1330 గంటలకు

పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇట్టి ఇ-టెండర్లుకు సంబంధించి పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-274/L/20-21

# విజయభాను సంపాదకీయం

## సాంస్కృతిక విశేషం

ఆయా కాలాల ప్రజల అనుభవాల, భావాల, అభిరుచుల, ఇష్టానిష్టాల, సుఖదుఃఖాల, భౌతిక ఆధ్యాత్మిక విషయాల సంపుటీకర ణమే సాహిత్యం. సాహిత్యంలో అంతర్భాగాలైన పదజాలం, సామెతలు, కవిత్వం ప్రతిదానిలోను ఏదో కొంత సాంస్కృతిక విశేషం లభించవచ్చు. కాలపరిణామంలో, ఆచార సంప్రదాయాల్లో, జీవన సరళిలో ఎన్నోరకాల మార్పు లు చోటుచేసుకోవచ్చు. కొన్ని పూర్తిగా పోవచ్చు. పాక్షికంగా మారవచ్చు. కొత్తవి ప్రారంభం కావచ్చు. వీటికి పరిసర ప్రాంతీయ భాషా సాహిత్య మత వ్యాపార సంబంధాల హేతువు కావచ్చు. దాడులు కావచ్చు. పాలకసంస్కృతి ఆచారాల అనుకరణలు కావచ్చు. సాహిత్యం సంస్కృతీపరిణామాల అవగాహనకు ఆధారభూతంగా ఎలా నిలుస్తుందో వైవిధ్యభరితమైన అంశాలు మచ్చుకు కొన్ని.. ఈ పిల్ల పదహారణాల తెలుగు అమ్మాయి. పిల్ల పదం ఏనాటిది? శాతవాహన కాలంనాటి గాథాసప్తశతిలో తొలిసారి కనిపిస్తుంది. అంతకుముందే జన వ్యవహారంలో నిత్యం వాడుకలో ఉన్న పదం. అంటే ఒక పదం వెనుక వేల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లే కదా. మరి పదహారణాల తెలుగు అమ్మాయి అని ఎందుకనాలి? పదిహేడు అనవచ్చు. పద్నాలుగు అనవచ్చు, 20 అణాలు అనవచ్చు కదా! నిజాం కాలంలో ఉన్న ద్రవ్య మారకం ఇది. అణా అంటే ఆరు పైసలు. 16 అణాలు అంటే 96 పైసలు. నిజాంకాలంలో 96 పైసలే రూపా యి కింద లెక్క. బ్రిటిషాంధ్రలో నూరుపైసలకు రూపాయి. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ ముఖ్యమంత్రి అయినప్పుడు నిజాం రుపీ ని బ్రిటిష్ రూపాయిని సమానం చేశారు. అయితే జనంలో సెంట్ పర్సెంట్ (నూటికి నూరుశాతం) అనే దగ్గర పదహారణాలు అనే జాతీయమే వాడుకలో ఉంది. మనం 25 పైసలకు చారాణా (24 పైసలు) అనీ, 50 పైసలకు (48) ఆఠాణా, 75 పైసలకు (72) బారాణా అనీ వ్యవహారానికి వాడుతూ సర్దుకున్నాం. ఇది చరిత్రలోని ఒక పరిణామానికి సాక్ష్యం. ఈ రోజు పెళ్ళిలో మాంగల్యధారణ అన్నది ప్రధానాంశం. నిజానికి ముహూర్తం అంటే నిర్దేశిత సమయమేం కాదు. దాదాపు 40 నిమిషాలు ఉంటుంది. పురోహితులు సరిగ్గా మధ్యలో ముహూర్తం పెడతారు. మన సౌకర్యం కోసం కాస్త అటూ ఇటూ అయినా పరవాలేదు. ఆ మూహుర్తంలో కూడా జిలకర బెల్లం పెట్టడమే ముఖ్యం తప్ప మాంగల్యధారణ కాదు. జిలకరబెల్లం, సప్తపది, హోమం ఇవే పెళ్ళికి మూలం. మాంగల్యధారణ తర్వాత కాలంలో వచ్చిన దాక్షిణాత్య ఆచారం. దీని కాలం ఎప్పటిది అని తెలుసుకోవాలంటే సాహిత్యాధారం తోడ్పడుతుంది. తిక్కన.. ఉత్తరాభిమన్యుల వివాహంలో తలంబ్రాలు పోసుకోవడాన్ని వర్ణించాడే తప్ప మాంగల్యధారణ వర్ణించలేదు. పోతన భాగవతంలో..

మ్రింగెడువాడు విభుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళ సూత్రంబు నెంతమది నమ్మినదో (భాగవతం.8-241)

అని స్పష్టంగా మాంగల్యధారణను చెప్పాడు. అంటే తిక్కన నాటికి లేకుండా పోతనకాలం నాటికి మధ్యలో ఈ ఆచారం వచ్చి స్థిరపడిందని ఊహించాలి. లలితా సహస్రనామం అందరూ పారాయణం చేస్తుంటారు. బ్రహ్మాండ పురాణం ఉత్తరభాగంలో లలితాసహస్రనామం ఉంది. అందులో కామేశబద్ధమాంగల్య సూత్రశోభిత కంధరా అని వస్తుంది. శివుడు పార్వతిమెడలో మంగళసూత్రం కట్టాడని భావం. బ్రహ్మాండ పురాణం గుప్తుల కాలంలో రాయబడిందంటారు. మరి అప్పుడు ఈ ఆచారం ఉందా? ఉన్నట్లు ఆధారాలు లేవు. ఎవరో భక్తాగ్రగణ్యుడు లలితాసహస్ర నామాన్ని బ్రహ్మండపురాణంలో దూర్చడంలో విజయం సాధించాడు. ఇలా మధ్యలో చేర్చిన వాటిని ప్రక్షిప్తాలని పిలుస్తాం.

చేతులారంగ శివుని పూజింపడేని -
నోరునొవ్వంగ హరికీర్తి నుడవడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగ నేటికి తల్లుల కడుపు చేటు..

అందరికీ తెలిసిన పోతన పద్యం ఇది. సాధారణంగా అర్థం చెప్పేస్తారు. కాని ఇందులో ఒక సంస్కృతీ విశేషాన్ని పోతన నిక్షిప్తం చేశాడని గమనిస్తే మరింత ఆనందం కలుగుతుంది. అభిషేకప్రియుడు శివుడు, కనుక శివాలయానికి వెళ్ళి శివుని నెత్తి మీద నీళ్ల పోయాలి. ఎందుకు గరళతాపహరణార్థం. అది చేతులారంగ చేయాల్సిందే. విష్ణువు సంకీర్తన ప్రియుడు. అందుకే విష్ణువుకు సుప్రభాతాలు, సహస్రనామాదులు ఉంటాయి. అవన్నీ నోరు నొవ్వంగ చేయాల్సిందే. చేతులారంగ శివుని పూజింపడేని.. నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని.. అంటే అభిషేకప్రియుడు శివుడు. సంకీర్తన ప్రియుడు విష్ణువు. నమస్కారప్రియుడు సూర్యుడు. స్మరణప్రియుడు దత్తాత్రేయుడు. ఆయాదేవతల అభీష్టాల ప్రకారం పూజిస్తేనే మన అభీష్టాలు నెరవేరుతాయి.

# విశాఖ జిల్లా జర్నలిస్టులకు ఆన్‌లైన్ శిక్షణా

## తరగతులు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ





విశాఖపట్నం : నిరంతరం నైపుణ్యాలను పెంచు కుంటూ, నిత్య విద్యార్థి గా వున్నవారు వారి రంగాలలో రాణిస్తారని రాష్ట్ర సమాచార మరియు రవాణా శాఖ మాత్యులు పేర్ని వెంకటరామయ్య తెలిపారు. శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ జర్నలిస్టులకు నిర్వహించిన ఆన్ లైన్ శిక్షణా కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఇంకా నేర్చుకోవాలనే ఉద్దేశంతో ప్రెస్ అకాడమీ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు మిత్రులను, శిక్షణ ఇస్తున్న సీనియర్ పాత్రికేయులు జి.వల్లీశ్వర్, ఉమామహేశ్వరరావులను అభినందించారు. ప్రభుత్వ సలహాదారులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ ప్రెస్ అకాడమీ ఏర్పాటు, గ్రామీణ విలేఖరులకు శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, రాజకీయాలు మీడియా సంబంధాలు తదితర విషయాలను వివరించారు.

పాఠకులకు అవసరమైన సమాచారాన్ని క్లుప్తంగా అందించడం, విలేఖరులు అలవాటు చేసుకోవాలన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నేర్చుకొని పనిచేయాలన్నారు.

జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు, జర్నలిస్టులు వారధి లాంటి వారని, వారికి వృత్తిపరంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం అత్యంత ఆవశ్యకమని తెలిపారు. జర్నలిస్టులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్స్ అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు జర్నలిస్టుల శిక్షణా కార్యక్రమంలో అన్నిఅంశాల పైన క్షుణ్ణంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సోషల్ మీడియాలో కూడా వార్తలు వస్తాయని వాటిలో కొన్ని అవాస్తవాలు వుంటున్నాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చొరవ తీసుకొని ఆన్ లైన్ లో శిక్షణా కార్యక్రమాన్ని విశాఖపట్నం ద్వారా ప్రారంభించినందుకు సంతోషం వ్యక్తం చేసారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ మాట్లాడుతూ జర్నలిజంలోని మెళుకువలు నేర్చుకోవాలని, మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఆసక్తి ఉన్న జర్నలిస్టులకు జర్నలిజం రంగంపై శిక్షణను అందించేందుకు, ప్రెస్ అకాడమీ చొరవ చూపుతున్నదని తెలిపారు. శిక్షణ శాస్త్రీయంగా వుండాలనే ధ్యేయంతో ఈరంగంలో నిష్ణాతులైన జర్నలిస్టులు, ప్రముఖులు ఆయా అంశాలపై బోధిస్తారన్నారు. అనంతరం వార్తలు సేకరించడంలో మెళుకువులు, వార్తల్ని పసిగట్టడం ఎలా అనే అంశంపై జి.వల్లీశ్వరి, వార్తల రచనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉమామహేశ్వరరావు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమాన్ని విక్రమసింహపురి విశ్వవిద్యాలయం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే సమన్వయం చేశారు. విశాఖపట్నం జిల్లా జర్నలిస్టులు జూమ్ విధానంలో ఆన్ లైన్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వ్యాక్సిన్ వచ్చినా.. మరో సవాలు!

## కేంద్రాన్ని ప్రశ్నించిన సీరమ్ సంస్థ సీఈఓ

దిల్లీ: కరోనా మహమ్మారి విలయతాండవానికి అడ్డుకట్ట వేసే వ్యాక్సిన్ కోసం ప్రపంచమంతా ఎదురుచూస్తోంది. కానీ, వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చాక దాన్ని కొనుగోలు చేసి, పంపిణీ చేయడం ఇప్పుడు అది పెద్ద సవాలని ఇప్పటికే చాలామంది నిపుణులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశంలో ఇది క్లిష్టమైన వ్యవహారంగా మారనుంది. దీన్ని ఉద్దేశించి ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఎస్ఐఐ) సీఈఓ అదర్ పూనావాలా ప్రభుత్వానికి ఓ ప్రశ్నను సంధించారు.

కొవిడ్ వ్యాక్సిన్‌ను కొనుగోలు చేసి, పంపిణీ చేయడానికి వచ్చే సంవత్సర కాలానికి కేంద్రం రూ.80వేల కోట్లను ఖర్చుచేయగలదాఅని ప్రశ్నించారు. దీనికి సంబంధించి ఆయన ట్వీట్ చేశారు.

# సమయం కవి

## శ్రీ శివ

ఎంత మధురమో శివనామము
మధురాతి మధురము శివనామము
ఘనకీర్తి గలట్టి శివనామము
సుఖ శాంతులొసగు శివనామము
మునులు జనులు జపించు శివనామము
భవసాగరం దాటించు శివనామము
భక్తజనుల హృది నిండిన శివనామము
నాగాభరణ నందివాహనా
త్రిలోచనాయ త్రికాలనాథ
అంబాసహిత అపురూప దేవ
కైలసవాస శ్రీ పార్వతీశ
అందరికీ ఆదిదేవుడా అందుకో మా వందనాలు

...కవితా రచన
చిటమనేని గంగరాజు

# పంచాంగం

మాసం : అధిక ఆశ్వయుజ; తిథి :ఏకాదశి రా.9.26; శ్రవణం రా.11.25; తె.వ.3.34ల 5.13.

ఆదివారం 27-09-2020

**మేషం** : పెద్దల ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ చేయరాదు. బ్యాంకు వ్యవహారాలు అనుకూలిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదావకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు. **వృషభం:** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. **మిథునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచు రణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొం టారు. **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవు తుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనిం చండి. **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవు తుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి. **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు. **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబ˘టం కష్టమే. **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుక లలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. **మీనం** : విందులలో పరిమితి

# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి



ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామానాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రమహ్మణ్వేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.

# సంకీర్తన

**కుజదోష నివారణకు** : పార్వతీపరమేశ్వరుల మంగళ˘రమె%న ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవసేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజలందుకునే దె%వం కుమారస్వామి అని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబుతున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలుస్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాఢ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకల్లో 'దివ్య క్షేత్రం' పర్యాటక చిత్రం స్వామి స్వరూపానందేంద్ర ఆవిష్కరణ




విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ అండ్ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి నిర్వహణలో రాబ్ ఫిలింస్ ఇంటర్నేషనల్ వారి టీవీ టూరిజం ఛానల్ నిర్మించిన చిత్రం 'దివ్య క్షేత్రం' గత ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవ 2019 వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రతిభ పుర స్కారాల్లో ఉత్తమ పర్యాటక చిత్రం అవార్డును అందుకున్న ఈ చిత్రాన్ని ప్రపంచ పర్యాటక దినోత్సవం 2020 సందర్భంగా చిత్ర దర్శకుడు రాష్ట్ర అవార్డు గ్రహీత మణి భూషణ్ మరియు విశాఖ శారద పీఠాధిపతి అయినటువంటి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి దివ్య ఆశీస్సుల తో ఈ చిత్రాన్ని స్వామి వారి సువర్ణ హస్తాలతో ఆవిష్కారించారు. ఈ సందర్భంగా స్వామి వారు అమృత భాషణం చేసారు. దేవాలయ పరిరక్షణ చాల అవసరమని మరుగున పడిపోతున్న హిందూ పురాతన దేవాలయాలను, వాటి విశిష్టతను ప్రజలకు తెలియ పరచే విదంగా చిత్రాల తీయడం లో మణిభూషణ్ కృషి అభినందనీయం అని ఈచిత్రం ప్రజల మనస్సులో దేవాలయాల పట్ల ఆకర్షణ కలిగిస్తుందని, చిత్ర బృందానికి అస్సిసులు తో కూడిన మంగళ శాసనాలు అందించారు.

బ్రహ్మకుమారీస్ నుండి విచ్చేసిన రామేశ్వరి అక్క మాట్లాడుతూ... సనాతన ధర్మాలకు ఆలయాలు ఒక చిరునామాలు, ప్రజలకు శాంతి, విజ్ఞానం అందించే దేవాలయాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సందర్శన చేయాలనీ ఈ చిత్రం ఒక చరిత్రకు దర్పణం అని మణి భూషణ్ సంకల్పదీరుడు అని కొనియాడారు. ఈ చిత్రానికి మొదటి కొనుగోలు చేసిన జాలాది విజయ మాట్లాడుతూ శ్రమని ఆయుధంగా మలచి ఎన్నో విజయాలు సాధించిన మణి భూషణ్ దర్శకత్వంలో వచ్చిన దివ్య క్షేత్రం పర్యాటకులకు ఒక దివ్య అనుభూతి కలగజేస్తుంది అని, ఆధ్యాత్మిక అవగాహన చిత్రాల ద్వారా వారికి సమాజం పట్ల ఉన్న భాద్యతను నెరవేరుస్తూ, మంచి దర్శకుడుగా పేరు పొందారని వారి నిర్మాణం లో మరిన్ని అవార్డు చిత్రాలు వస్తాయని ఆశభావము వ్యక్తపర్చారు. మణి భూషణ్ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని తొలిసారిగా పర్యాటకులకు కనువిందు చేయడానికి విడుదల చేస్తున్నట్టు తెలిపారు.ఈ చిత్రం విజయనగరం లో వెలసిన సుమారు 1000 సంవత్సరాల పూర్వం నిర్మించిన అతి పురాతన దేవాలయం శ్రీశ్రీశ్రీ మన్నార్ రాజా వేణుగోపాల స్వామి దివ్యాక్షత్రాన్ని మీకు దృశ్య కావ్యంగ మలచి పర్యాటకుల మదిలో ఒక గొప్ప అనుభూతిని కలిగించే విదంగా మలచమని. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక టెంపుల్ టూరిజం లో భాగంగా ఈ చిత్రాన్ని రూపొందించామని...మై సినిమాహాల్ అనే అప్ లో ఈ చిత్రాన్ని చూసి ఆదరిస్తారని ఈ సందర్బంగా కోరారు అలాగే పర్యాటక సమాచారానికి 9848418582 సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమనికి సిఈఓ శ్రీ సీత రామ స్వామి, ఎడిటర్ నీరజభూషణ్, హీరో నిర్మాత ఆదిత్యభూషణ్, నటుడు సూర్య తదితరులు హాజరయ్యారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో పెద్దాపురం ఐసిడిఎస్ సీడీపీవో ఆధ్వర్యంలో

# గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషణ కిట్స్ పంపిణీ





పెద్దాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా పెద్దాపురం మండ లం తూర్పుపాకల అంగన్వాడీ కేంద్రంలో పెద్దాపురం ఐసిడిఎస్ సీడీపీవో పి.సావిత్రి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషణ కిట్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా సీడీపీవో పి.సావిత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యదీక్షతతో ప్రతీ పథకాన్ని అమలు చేస్తూ వస్తున్నారని అందులో భాగంగానే 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు సంపూర్ణ పోషణ అందించాలనే లక్ష్యంతో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం చేపట్టారని తెలిపారు. గర్భిణీ స్త్రీలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ మంచి ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. ఈ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా ఉచితంగా అంద జేస్తుందని తెలిపారు. ఈ నెల 10 వ తేదీన పెద్దాపురంలో నియోజకవర్గ స్థాయిలో వైఎస్సార్ పోషణ పథకం ప్రారంభించడం జరిగిందని, మండలంలోని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పోషక విలువలు గల స్టాల్స్ ను, ఆటల పోటీలను, గర్భిణీ స్త్రీలకు, బాలింత లకు,చిన్నారులకు పోషక విలువల ఆవశ్యకత పై అవగాహన కల్పిన్నామని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలు, బాలింతలు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్స్ సీడీపీవో అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల సూపర్ వైజర్ బాల త్రిపుర సుందరి, అంగన్వాడి కేంద్రం కార్యకర్త ఎస్ బ్రహ్మమణి, సచివాలయం మహిళా పోలీసు మాధురి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హులు బ్యాంక్ ఖాతాలను తెరవాలి



ములగాడ : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్న ఫలాలను పొందాలంటే అర్హులైన వారందరూ తప్పనిసరిగా బ్యాంక్ ఖాతాలను తెరవాలని 40వ వార్డ్ వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి గుండపు నాగేశ్వరరావు సూచించారు. శనివారం జీవీఎంసీ 40వ(45) వార్డులో యుసిడి సిఓ మహాదేవి సూచన మేరకు, సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రాజాబాబు ఆధ్వర్యంలో, బిజినెస్ కరస్పాండెంట్ యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గాజువాక బ్రాంచ్ అధికారులు వార్డులో ఎకౌంట్ లేని వారికి జన్ దన్ ఎకౌంట్ పైసా కట్టకుండా(0 ఎకౌంటు) ఎకౌం టులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుండపు నాగేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ పశ్చిమ వైకాపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మళ్ళ విజయప్రసాద్ అదేశాల మేరకు సచి వాలయం అడ్మిన్ హనోక్ పరివేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది బర్రి సూర్య ప్రకాష్ వార్డు వాలెంటిర్లు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి అవంతి, ద్రోణంరాజు త్వరగా కోలుకోవాలని

# బోదిలపాటి సత్య రూపవాణి ఉమామహేశ్వరరావు దంపతులు పూజలు



విశాఖపట్నం : దక్షిణ నియోజకవర్గం వన్ టౌన్ విశ్వ బ్రాహ్మణ కళ్యాణ మండపంలో 38 వార్డు వై ఎస్ ఆర్‌సిపీ అభ్యర్థిని బోదిలపాటి సత్య రూపవాణి మాజీ కార్పొరేటర్ ఉమా మహేశ్వరరావు దంపతులు జిల్లా మంత్రి వర్యులు అవంతి శ్రీనివాస్ మరియు విఎం ఆర్‌డిఏ మాజీ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాసులు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యం ఆయుష్ పొందాలని మహిళలచే సామూహికంగా శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం శ్రీ లలితా సహస్రనామ పారాయణ లింగాష్టకం హనుమాన్ చాలీసా గోవింద నామ సంకీర్తనతో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ గీతా ప్రచార సమితి గౌరవ అధ్యక్షులు వై కృష్ణ మూర్తి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి రాజ శేఖర్ ఎంబర్ మన్నార్ దేవస్థానం మాజీ చైర్మన్ పి జగన్ మోహన్‌రావు, ఎం.నాగేశ్వరరావు లు జ్యోతులు వెలిగించి ప్రారంభించగా సత్యరూప వాణి ఉమామహేశ్వర రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో...

38 వార్డు వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు సన్యాసిరావు, పెద్దగాడ బాబ్జి, పల్లి శ్రీనివాస్, అయ్యప్ప ,టిఎల్ఎఫ్ అధ్యక్షులు బి.వెంకటరత్నం, కడియం ప్రసాద్, కె.రమేష్, సురేష్, నానాజీ, వాసు, ఆదిలు పాల్గొన్నారు.

# వైయస్సార్ భీమా అందజేత



భీమా పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

గాజువాక : నియోజకవర్గంలోని జీవీఎంసీ పరిధిలో 76 వార్డు పెద్ద కోరాడ గ్రామానికి చెందిన పూడి గురు నాయుడు ఇటీవల అకాల మరణం చెందాడు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ ప్రభుత్వ తరపున ఆయన భార్య వెంకట లక్ష్మి కి వైయస్సార్ భీమా కింద రెండు లక్షల రూపాయలు భీమా పత్రాన్ని వై ఎస్ ఆర్ సి పి 76 వార్డు కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి రమణ చేతుల మీదుగా శనివారం మృతిని కుటుం బానికి అందజేశారు. ఈ సందర్భంగా దొడ్డి రమణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైస్సార్ భీమాపథకము అట్టడుగు పేద ప్రజలకు ఎంతో ఉపయోగ కరమన్నారు. మృతిని కుటుంబానికి వార్డు ప్రజల తరపున ఆయన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తాటికొండ అచ్యుత్,అండి బోయిన సన్నీ, ఆర్ పి అనూష, భీమా సిబ్బంది నవ మణి, వెంకటేష్, కె.రమణ, సిహెచ్ కన్నా రావు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో 'సైకో వర్మ' మూవీ హీరో క్రాంతిబాబు జన్మదిన వేడుకలు



'సైకో వర్మ' హీరో క్రాంతి బాబు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులు

చోడవరం : పట్టణంలోని పూర్ణ థియేటర్లో నిర్మాత నట్టి కుమార్ తనయుడు "సైకో వర్మ" మూవీ హీరో క్రాంతి కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పూర్ణ థియేటర్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది, కార్మికులు, క్రాంతి బాబు అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రాంతిబాబు హీరోగా నటించిన తొలి సినిమా సైకో వర్మ విజయం సాధించాలని ఆకాంక్షిం చారు. అనంతరం సుమారు వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## త్వరితగతిన నాడు-నేడు పనులు

విజయనగరం : నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని సంయుక్త కలెక్టర్(అభివృద్ధి) ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పనులపై కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎంఈవోలు, ఇంజనీరింగు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఇవో నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 266/2019**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Gajuwaka Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. K.Sridevi & Others ...Opponents**

**OP-1 : Karanam Sridevi, W/o. Naga Raju, Hindu, Aged 37 years, R/o. D.No.26-13-135, Chinnagantyada, Opp: Sai Master School, Old Gajuwaka, Visakhapatnam. .**
**OP-4 : Neelam Soma Raju, S/o. Suryanarayana, Hindu, Aged 54 years, R/o. D.No.27-3-57/3, Srinagar, Opp: Raghavendra Public School, Gajuwaka, Visakhapatnam.**
**OP-6 : Karanam Naga Raju, S/o. Appala Naidu, Hindu, Aged 43 years, R/o. D.No.26-13-135, Chinnagantyada, Opp: Sai Master School, Old Gajuwaka, Visakhapatnam.**
**OP-7 : Sariyam Bhima Raju, S/o. Ramudu, Hindu, Aged 46 years, R/o. Qtr.No.127/E, Middle, Sector-5, Ukkunagaram, Steelplant, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits /Arbitrator, 6th Floor, Udyog Bhavan, Vuda Complex, Siripuram, Visakhapatnam-530003, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **15-10-2020 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 15-10-2020**

**Sri. A.VENKATESWARA RAO**
**& Sri. P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 267/2019**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Gopalapatnam Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. B.Sankara Rao & Others ...Opponents**

**OP-1 : Birlangi Sankara Rao, S/o.Tulasi Rao (Late), Hindu, Aged 41 years, R/o.D.No.3-70/4, LIG-58A, Mithilapuri Vuda Colony, Madhurawada, Visakhapatnam.**
**OP-2 : Yedurupaka Venkata Siva Kumar, S/o. Dharmayya (Late) Hindu, Aged 50 years, R/o.D.No.7-1-10/1, Municipal Colony, Opp: Syndicate Bank, Chinawaltair, Visakhapatnam-17**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits /Arbitrator, 6th Floor, Udyog Bhavan, Vuda Complex, Siripuram, Visakhapatnam-530003, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **15-10-2020 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 15-10-2020**

**Sri. A.VENKATESWARA RAO**
**& Sri. P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 334/2019**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Gajuwaka Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. M.Ramireddy Naik & Others ...Opponents**

**OP-3 : Sabbavarapu Chinnayya, S/o. Atchinna, Hindu, Aged 47 years, R/o. D.No.13-37, SC Colony, Near Z.P.H.School, Vadlapudi, Visakhapatnam-46.**
**OP-6 : Nakka Srinivasa Rao, S/o. Sanni Babu, Hindu, Aged 52 years, R/o.Qtr.No.111B, Sector-VIII, Ukkunagaram, Steelplant, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits /Arbitrator, 6th Floor, Udyog Bhavan, Vuda Complex, Siripuram, Visakhapatnam-530003, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **15-10-2020 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 15-10-2020**

**Sri. P.SATYANARAYANA**
**& Sri. N.P.RAJU,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 335/2019**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Gajuwaka Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. S.Visweswara Rao & Others ...Opponents**

**OP-1 : Sabbavarapu Visweswara Rao, S/o.Chinnayya, Hindu, Aged 24 years, R/o. D.No. 13-37, Kanithi SC Colony, Near High School, Vadlapudi, Visakhapatnam-46**
**OP-2 : Sabbavarapu Chinnayya, S/o. Atchanna, Hindu, Aged 47 years, R/o.D.No.13-37, Kanithi SC Colony, Near High School, Vadlapudi, Visakhapatnam-46.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits /Arbitrator, 6th Floor, Udyog Bhavan, Vuda Complex, Siripuram, Visakhapatnam-530003, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **15-10-2020 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 15-10-2020**

**Sri. P.SATYANARAYANA**
**& Sri. N.P.RAJU,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

# సీపీఐ ప్రచార వారోత్సవాలు ప్రారంభం



గాజువాక : సీపీఐ జాతీయ పూర్వ ప్రధానకార్యదర్శి ఏ.బి.బర్ధన్ శతజయంతోత్సవాల సందర్భంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీ.పీ.ఐ) ప్రచార వారోత్సవాలను ప్రారంభించింది. కొత్త గాజువాక మార్కెట్ ప్రాంతంలో శనివారం సీ.పీ.ఐ నాయకులు, కార్యకర్తలు ప్రచార వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సీ.పీ.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజల పై అదనపు భారాలను మోపిందని విమర్శించారు. సంక్షే మం మాటున దళితులపై, ప్రజాస్వామ్య హక్కుల పై దాడులకు పూను కోవడం దుర్మార్గమన్నారు. సీ.పీ.ఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా వారం రోజుల పాటు ప్రచార వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు టి.సాంబ మూర్తి, నాయకులు కర్రి వెంకటేశ్వర రావు, కె.ఎన్.ఈశ్వరరావు, అప్పారి విష్ణుమూర్తి, పలువురు సీపీఐ, మహిళా నేతలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం వైభవంగా శ్రీ స్వామివారి ప్రాకార సేవ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పము లతో అలంకరించి శ్రీ స్వామి, అమ్మ వార్లను పల్లకిలో ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్చరణ, భక్తుల నామస్మరణ, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి ఆలయం లోపల చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ అర్చకులు చిట్టెం.గోపి, పరిచారకుడు ఘంటసాల. సతీష్, ఆలయ ఏఈవో భ్రమరాంబ, సూపరింటెండెంట్ లక్ష్మణ స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కంచి అప్పారావు, కంచిబొట్ల రాంబాబు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అభ్యర్ధులకు ఇది తగునా...?

- సచివాలయంలో కార్పోరేటర్ అభ్యర్థులు గోడపత్రికలతో ప్రచారం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రతిపక్షపార్టీ అభ్యర్థులు







గాజువాక : ప్రభుత్వ సచివాలయం గోడలపై అధికార పార్టీకి చెందిన కార్పోరేట్ అభ్యర్ధులు పోస్టర్లతో ప్రచారం చేయడంపై ప్రతిపక్షాలకు చెందిన అభ్యర్దులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారికో న్యాయం... మాకో న్యాయమా అని ప్రశ్నల బాణాలు సంధిస్తున్నారు. కరోనా నేపద్యంలో మహావిశాఖ నగరపాలక సంస్థ కార్పోరేషన్ ఎన్నికలు వాయిదా పడిన సంగతి అందరికి తెలిసిన విషయమేనని, అయినా అసలు ఎన్నికలు జరుగుతాయో...జరగవో తెలియని సమయంలో ఇలాంటి పోకడలకు పోవడం అధికార పార్టీ అభ్యర్దులకు తగదని విమర్శలవర్షం కురిపిస్తున్నారు. ఇంకా కార్పోరేషన్ ఎన్నికలు జరగలేదు. జరుగుతాయో లేదో తెలియదు. అయినా గెలిసిన కార్పోరేటర్‌లా అధికారపార్టీ అభ్యర్దులు బిల్డప్ ఇవ్వడం తగదని హెచ్చరిస్తున్నారు.

ఇది ఓటర్లను తప్పుదోవ పట్టించడమేనని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 61,62 వార్డుల పరిధిలోని ప్రభుత్వ సచివాలయం (మరిడిమాంభ సచివాలయం) లో ఆ వార్డులలో అధికార పార్టీ అభ్యర్దులుగా బరిలో ఉన్న అభ్యర్ధులు గోడపత్రికలను సచివాలయం గోడలపై అతికించారు.

అయితే దీనిని గమనించిన 62వ వార్డు బహుజనసమాజ్‌వాది పార్టీ కార్పోరేటర్ అభ్యర్థి అనపర్తి సైదా సుధర్శన్ ద్వజమెత్తారు. ఈ విధంగా ప్రచారం చేపట్టడం ఓటర్లను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. అధికారబలంతో ఓటర్లను ప్రభావితం చేయడం తగదని హెచ్చరించారు.ఇది ఎన్నికల నిబంధనల ఉల్లంఘనని మండిపడ్డారు.

ఈ విధంగా ప్రచారం చేసే అవకాశం అన్నిపార్టీలకు కల్పించాలని, లేని ఎడల ఇటువంటి ప్రచారాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని, లేని యెడల ఎన్నికల కమీషన్‌కు పార్టీ తరుపునఫిర్యాదు చేస్తామని సైదా సుధర్శన్ హెచ్చరించారు.

# సారాలో విషం కలపడంతోనే ఇద్దరు వ్యక్తులు మృతి

## కొయ్యూరు సిఐ వెంకటరమణ



వివరాలు తెలియజేస్తున్న సిఐ వెంకటరమణ

కొయ్యూరు : ఈ నెల 24వ తేదీన కొయ్యూరు మండలం కినపర్తి పంచాయతీ భీమవరం గ్రామంలో నాటుసారా తాగి జనుమూరు బాలరాజు, అతని స్నేహితుడు గొలుగొండ మండలం కేడిపేట చెందిన పైల మత్స్య వెంకటరత్నంనాయుడు అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటనలో చాకచక్యంగా వ్యవహరించిన కొయ్యూరు పోలీసులు ఒక్కరోజులోనే కేసును ఛేదించారు. కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, కొయ్యూరు సిఐ వెంకటరమణ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు సీఐ, ఎస్సైలు తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు బాలరాజుకు భార్య మల్లయ్యమ్మతో గత పదేళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. బాలరాజు తాగుడుకు బానిసై భార్యను శారీరకంగా, మానసికంగా వేధింపులకు పాల్పడేవాడు. ఈ మధ్య వేధింపులు మరీ ఎక్కువ కావడంతో విసిగిపోయిన భార్య మల్లయ్యమ్మ భర్తను చంపాలనే ఉద్ధేశంతో బాలరాజు తాగే నాటుసారా బాటిల్‌లో పురుగుల మందును కలిపింది. విషయం తెలియని బాలరాజు అతని స్నేహితుడు పైల మత్స్య వెంకటరత్నంనాయుడుతో కలిసి నాటుసారా సేవించారు. దీంతో అస్వస్థతకు గురై ఇద్దరూ మృతి చెందారు. ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమైన జనుమూరు మల్లయ్యమ్మను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర ఉన్నారు.

# వ్యవసాయ బిల్లు రైతులకు మేలు

## బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వ్యవసాయ బిల్లు వలన రైతులకు మేలు జరుగుతుందని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వినర్ రాజాన సన్యాంసి నాయుడు అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు వ్యవసాయ బిల్లు ఆమోదంతో ఆయన బీజేపీ నాయకులతో కలిసి రైతులు ను సత్కరించి స్వీటీస్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొంతిన భక్త సాయిరాం, రాజాన రాజు, అగ్గాల హనుమంతురావు తదితరులు ఉన్నారు.

# విశాఖలో వసతి కల్పించడంపై ఎంపీ మాధవి, శివప్రసాద్‌కు సచివాలయ అభ్యర్థులు ధన్యవాదాలు

కొయ్యూరు : ఈ నెల 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అరకు, పాడేరు నియోజకవర్గాల నుంచి వచ్చిన విశాఖపట్నం నగరానికి పరీక్ష హాజరవడం కొరకు వచ్చిన పురుష, మహిళా అభ్యర్థులకు వసతి ఏర్పాటు చేసిన అరకు ఎంపి గొడ్డేటి మాధవి, నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఫౌండర్ శివ ప్రసాద్‌కు సచివాలయ అభ్యర్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఎనిమిది రోజులు మన్య ప్రాంతం నుంచి వచ్చిన 569 మంది గ్రామ సచివాలయ అభ్యర్థులకు వసతి సౌకర్యాలు, భోజన సదుపాయాలు కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో మన్య ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందజేయడంలో ముందు ఉంటానని తెలిపారు. ఎంపీ గొడ్డేటి మాధవి మాట్లాడుతూ మన్య ప్రాంతం నుంచి పరీక్షల కోసం వచ్చే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంతంగా మరుసటి రోజు రాసే పరీక్ష మీద దృష్టి పెట్టాలనే ఆలోచనతో ఈ వసతి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపి తెలిపారు. ఈ వసతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్క అభ్యర్థి, అభ్యర్థినికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సచివాలయం పరీక్షలకు హాజరైన ప్రతి ఒక్క అభ్యర్థికి మంచి ఫలితాలు రావాలని ఆకాంక్షించారు. అదే విధంగా మన్య ప్రాంత ప్రజలకు ఎటువంటి అవసరం వచ్చినా మన్య ప్రాంతంలో ఎటువంటి సమస్యలు ఉన్నా ఆమె మన్య ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. నేను త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేసిన నా శ్రేయోభిలాషులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ఇప్పుడు నా ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని తెలిపారు.



అరకు ఎంపీ మాధవి

# మళ్ళీ విజ్రంభిస్తున్న కరోనా కేసులు

## - మండలంలో తాజాగా 14 మందికి పాజిటివ్

దేవరాపల్లి : మండలంలో కరోనా కేసులు సంఖ్య మళ్ళీ పెరుగుతున్నాయి. కరోనా ను మరిచి గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న జనానికి మళ్ళీ షాక్ తగిలింది. దేవరాపల్లి, వేచలం పి హెచ్ సి లలో శనివారం ఒకేసారి 14 కేసులు నమోదయ్యాయి. వేచలం పి హెచ్ సి లో తొమ్మిది కేసులు రాగా, దేవరాపల్లిలో ఐదు కేసులు నమోదైనట్లు వైద్యులు బి. హారిక, గోవిందరెడ్డి, ఎస్. లలితా, రాజేష్ కుమార్ లు తెలిపారు. రెండు ఆసుపత్రిల పరిధిలో మొత్తం 145 కేసులు నమోదు కాగా, అందులో 33 కేసులు వైద్యులు పర్యవేక్షణలో ఉన్నాయన్నారు. దేవరాపల్లి పి హెచ్ సి లో శనివారం 25 వి టి ఎం, 9 ఆర్ డి కిట్లు చేయగా అందులో ఇద్దరకీ పాజిటివ్ వచ్చింది. వేచలం పరిధిలో ఆలమండలో 2, తారువలో 2, కలిగొట్ల 3 కేసులు నమోదయ్యాయి.

# దళితులపై పెరుగుతున్న దాడులను అరికట్టాలి

- తక్షణమే ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ నియామకం చేపట్టాలి
- చిత్తశుద్ధితో అట్రాసిటీ చట్టం అమలు చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం, దళిత సంఘాలు డిమాండ్

దేవరాపల్లి : జిల్లాలో దళితులుపై జరుగుతున్న దాడులును వెంటనే అరికట్టాలని ఏ పి వ్యవసాయ కార్మిక సంఘం, విశాఖ జిల్లా దళిత కళా మండలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, దళిత కళా మండలి జిల్లా అధ్యక్షులు కాటపల్లి అప్పారావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోజు రోజుకి దళితులుపై దాడులు మితిమీరుపోతున్నాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఎన్నికల్లో నూటికి 85 శాతం దళి తులు, గిరిజనులు ఓట్లుతో గద్దెనెక్కిన ప్రభుత్వం దళితులు సమస్యలకు పరిష్కారం చూపలేక పోతుందని అన్నారు. ఉదాహరణ కు మాడుగుల మండలం యం.కోటపాడు దళితులు శ్మశానవాటిక కోసం ఆరు నె లల నుంచి దళితులు అందోళన చేస్తున్న పట్టించుకోవడం లేదని దళితులు ఎవరో ఒక్కరు చనిపోతున్నప్పడల్లా ఆందోళన చేయవలసివస్తుందని తెలిపారు. నర్సిపట్నం ఏరియా ఆసుపత్రిలో మత్తు డాక్టరు సుధాకర్ మాస్కులు పిపి కిట్లు లేవని అడిగినందుకు సస్పెండ్ చేసి పిచ్చివాడిని చేసిన ఘనత ఈ ప్రభుత్వనికి దక్కిందని అన్నారు. పెందుర్తి మండలం సీతానగరంకు చెందిన కర్రి శ్రీకాంత్ కు గుండుగీసీ అవమానించారని బుచ్చయ్యపేట గ్రామంలో తోట అప్పారావుకు చేందిన జిరాయితీ భూమిలలో అడ్డంగా రోడ్డువేసిన పెత్తనదార్లుపై నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు.దళితులు ఇప్పటికే అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగిందని తహశీల్దార్ ఈ భూమి దళితులు జిరాయితీ భూమి అని నిర్ధరాణ చేసిన పెత్తన దార్లును ఆరెస్టు చేయలేదని తెలిపారు. రావికమతం మండలం గుమ్మాలపాడు గ్రామంలో దళితులు అమ్మాయిని అగ్రవర్ణనానికి చెందిన యువకుడు పెళ్ళిచేసుకున్నందుకు దళితులు ను సాంఘీక బహిష్కరణ చేసారని నేటికి సాంఘీక బహిష్కరణ కోనసాగుతున్న కారకులైన వారిపై ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సాంఘీక బహిష్కరణ జరిగిన చోట దళితులకు ప్రభుత్వం చేయవలసిన అన్ని రకాలు సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తో సహ ఉన్నతాధికారులు అందరూ గ్రామన్ని సందర్శించాలని డిమాండ్ చేసారు. దళితులు చట్టాలు పై గతంలో నేలకొక్కసారి గ్రామసభలు ను పెట్టి అధికారులు సాంఘీక సమస్యలు పై ప్రజలను చైతన్య చేసే వారని దీన్ని ఈప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తిగా అటుకు ఎక్కించిందన్నారు. రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలన్నారు. కారం శివాజీ పదవీకాలం ముగిసిన తర్వాత మరలా ఈబాధ్యలు ఎవరికి అప్పగించలేదని తెలిపారు. ఈ ప్రభుత్వనికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కమిషన్ ను నియ మించాలని డిమాండ్ చేసారు. డప్పు కళాకారులు, చర్మకారులు పోరాడి సాధించుకున్న పెన్షన్ సౌకర్యం సాదించుకుంటె దీనికి అదికార పార్టి నాయకులు తమ సోంత జాగిర్ లాగా ఇంటిచుట్టు తీప్పించుకుంతున్నారని, పేదలకు పెన్షన్ లు రాకుండా చేస్తున్నారని అన్నారు. ఎస్ సి కార్పొరేషన్ ద్వారా దళితులు భూమి కోనుగోలు పథకం ఉంటే, దీనికి ఈ ప్రభుత్వం మంగళం పాడిందని దింతో పాటు ఎస్ సి, ఎస్ టి కార్పొరేషన్ లు ద్వారా దళిత, గిరిజనుకు ఇచ్చే స్వయం ఉపాధికి ఇచ్చే రుణాలు, ఉచిత కరెంట్ కు ఈ ప్రభుత్వం పాతర వేసిందని అన్నారు.





దళిత ఉద్ధరాణ ప్రభుత్వ అంటు తేనేపూసిన కత్తిలాంటి తియ్యని మాటలు చేప్పిన ప్రభుత్వ ప్రకటనల అన్ని మోస పూరితమైనవని తెలిపారు. వెంటనే దళత, గిరిజనులుపై జరుగుతున్న దాడులు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ సి, ఎస్ టి కమిషన్ ను నియామించాలని డిమాండ్ చేసారు. లేదంటే జిల్లావ్యాప్తంగా దళిత, గిరిజనులను ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలు చేయక తప్పదని వెంకన్న, అప్పారావు హెచ్చరించారు.

# శ్రీ అనంత ఎంటర్ప్రైజెస్ బ్యాటరీ క్లినిక్ దినదినాభివృద్ధి చెందాలి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్బి అంజాద్భాష - కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి**



కడప : శ్రీ అనంత ఎంటర్ప్రైజెస్ వారు ఏర్పాటు చేసిన బ్యాటరీ క్లినిక్ దినదినాభివృద్ధి చెందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్బి అంజాద్భాష, కమలా పురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, పేర్కొన్నారు. శనివారం ఆర్టీసీ కాలనీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అనంత ఎంట ర్ప్రైజెస్ బ్యాటరీ క్లినిక్ ను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు, ఎస్.బి. అంజాద్భాష, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా నూతన టెక్నాలజీతో బ్యాటరీ క్లినిక్, ను ప్రారంభించడం జరిగిందన్నారు. క్లినిక్ అంటే ముఖ్యంగా హాస్పిటల్ మాత్రమే గుర్తుకు వస్తాయన్నారు.నేడు అన్ని పాత బ్యాటరీలకు సంబంధించి బ్యాటరీ క్లినిక్ ద్వారా బ్యాటరీ రీ జనరేషన్ చేసి బ్యాటరీ యొక్క జీవిత కాలాన్ని పెంచడం జరుగుతుందన్నారు.బ్యాటరీ కాలపరిమితి, చార్జింగ్ అయి పోయిన తర్వాత వారంటీ వరకు మాత్రమే కంపెనీ రెస్పాన్స్ ఉంటుం దన్నారు. వారంటీ తర్వాత కొత్త బ్యాటరీ రీప్లేస్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పుడు కడప పట్టణంలో నూతన టెక్నాలజీతో పాత బ్యాటరీలకు 7 పాయింట్లు మినిమమ్ వోల్ట్ ఉంటే వాటిని కొత్త బ్యాటరీలుగా రీ జనరేట్ చేయడం జరుగుతుందన్నారు. బ్యాటరీ క్లినిక్ చేసిన తర్వాత ఆరు నెలల పాటు వారంటీ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున శ్రీ అనంత ఎంటర్ప్రైజెస్ వారు ఏర్పాటు చేసిన బ్యాటరీ క్లినిక్ ను వాహనదారులు అందరూ సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ అనంత ఎంటర్ప్రైజెస్ అధినేత దినేష్ రెడ్డి, వైయస్ఆర్ సీపీ నాయకులు మాధవరెడ్డి, రాజు, 12 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి శివ కోటి రెడ్డి, 31వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అజ్మతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## 71వ జాతీయ హిందీ దివన్ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం : ఆదర్శ హిందీ ప్రేమిమండలి భీమిలి శాఖ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు “ రాష్ట్రభాష - రాజభాష “ హిందీ నేర్చుకోవలసిన ఆవశ్యకత అను అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. 71వ జాతీయ హిందీ దివన్ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆదర్శ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేయగా విద్యార్థిని విద్యార్థుల చేత “ రాష్ట్రభాష - రాజభాష “ హిందీ నేర్చుకోవలసిన ఆవశ్యకత అను అంశంపై జరుగు వ్యాసరచన పోటీలను ప్రారంభించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ.. 1918 సంవత్సరంలో మద్రాస్ కేంద్రంగా ఆదర్శ హిందీ ప్రేమిమండలిని నాటి స్వాతంత్ర్య సమరయోధులు, మన జాతిపిత మహాత్మాగాంధీ చేతులమీదుగా ప్రారంభించడమైనదని, స్వాతంత్ర్యానంతరం 1949వ సంవత్సరం సెప్టెంబర్ ‘ 14వ తేదీన హిందీని జాతీయ రాజభాషగా పార్లమెంట్ సాక్షిగా ఆమోదం పొందిందని, అప్పటినుండి ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన జాతీయ హిందీ దివన్ కార్యక్రమం దేశ వ్యాప్తంగా జరుపుకోవడం భారతీయుల ఆనవాయితీ అని అన్నారు. దేశంలో ఉండే ప్రతీ ఒక్కరూ హిందీని నేర్చుకోవాలని, జాతీయ భాష అయిన హిందీ ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, దేశంలో ఎక్కువ రాష్ట్రాలు హిందీని మాట్లాడటం వలన హిందీ యొక్క ప్రాముఖ్యత ఉందని గంటా నూకరాజు అన్నారు.

వ్యవస్థాపక చైర్మన్ కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాట్లాడుతూ ముగింపు కార్యక్రమం ఈనెల 29వ తేదీన జరుగుతుందని, ఉత్తీర్ణులైన విద్యార్ధిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చే స్తామనీ తెలిపారు.

# గ్రామాల్లో పర్యటించిన అమర్



అనకాపల్లి : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శనివారం చింతలనిప్పుల అగ్రహారం, మార్టూరు సచివాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అధికార్లతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడంతో పాటు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. మార్టూరు గ్రామంలో 2కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు కోనాం చెరువు అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.మార్టూరు, మాకవరం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి నాణ్యమైన సేవలు సచివాలయంలో అందించడానికి సిబ్బంది సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో...

వైసిపి మండల అధ్యక్షుడు గొర్లి సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, మార్టూరు గ్రామ అధ్యక్షుడు కరణం నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కరణం కృష్ణ, ఎంపిటిసి అభ్యర్థి మిద్దే రాజా,చంద్రరావు, ఒమ్మి మధు, కరణం వెంకట సూర్య సన్యాశినాయుడు, పాల్నాటి కాసుబాబు, పోతిన సాధూరావు, కరణం శివ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆరాధ్యగాయకుడు బాలు

**- అనూరాధా పరశురామ్**



విశాఖపట్నం : తెలుగువారి ఆరాధ్యగాయకుడు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం అని విజయనగరం మహారాజా సంగీత నృత్యకళాశాల ప్రిన్సిపాల్ అనూరాధా పరశురామ్ అన్నారు. ఘంటసాల సంగీత సాంస్క ృతిక సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం గురజాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలు సంతాపసభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఉన్నత విలువలు గలిగిన బాలు వేలాదిమంది గాయకులను తీర్చిదిద్దారని, తెలుగు పాట ఉన్నంతవారకు బాలు తెలుగువారి గుండెల్లో కొలువై యుంటారని అన్నారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో తొలుత బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల సంగీత సాంస్క ృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్, జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, అలయన్స్‌క్లబ్ గవర్నర్ పిన్నింటి సూర్యనారాయణ, పాఠశాల కరస్పాండెంట్ ఎం.స్వరూప, లత తదితరులు పాల్గొన్నారు.

### భూసేకరణ వేగవంతం చేయాలి: జేసీ

విజయనగరం : తోటపల్లి, తారకరామ, వెంగళరాయసాగర్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయాలని సంయుక్త కలెక్టర్(రెవెన్యూ) జీసీ కిశోర్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో జలవనరులు, రెవెన్యూ అధికారులతో భూసేకరణ పనులపై సమీక్షించారు. భూముల వివరాలను వెంటనే అందజేయాలని సూచించారు. పరిహారానికి సంబంధించిన బిల్లులను వెంటనే అప్‌లోడు చేయాలని, చెల్లింపులు త్వరగా చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో బీహెచ్ భవానీశంకర్, ఇరిగేషన్ ఈఈ రామచంద్ర, ప్రత్యేక ఉపకలెక్టర్లు బాలత్రిపురసుందరి, వెంకటేశ్వర్లు, సాల్మన్‌రాజ్ పాల్గొన్నారు.

## ఈ నెల 30వ తేదీన పెద్దాపురం అన్ని కోర్టులలో వర్చువల్ లోక్ అదాలత్

పెద్దాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం ఈ నెల 30వ తేదీన పెద్దాపురం అన్ని కోర్టులలో వర్చువల్ లోక్ అదాలత్ నిర్వహింపబడునని పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు తెలియజేశారు. ఈ వర్చువల్ లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోదలచిన కక్షిదారులు తమన్యాయవాదులను లేదా సంబంధిత పోలీసు వారిని సంప్రదించి తమ సమ్మత పత్రాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,రాజమహేంద్రవరం వారికి ఎస్ఎమ్ఎస్ రూపంలో 9440901047 నంబరునకు లేదా ఈ- మెయిల్ ద్వారా తెలియజేయాల్సి ఉందని తెలిపారు.

ఈ వర్చువల్ లోక్ అదాలత్ లో సివిల్, రాజీ చేసుకోదలచిన క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, మెటారు వాహనాల కేసులు, బ్యాంకు, ప్రభుత్వ రంగ కేసులు మొదలగునవి పరిష్కరిస్తామని తెలియజేశారు.

పోలీసులు, న్యాయవాదులు కోవిడ్ నిబంధనలు, రక్షణను ఖచ్చితంగా పాటిస్తూ ఈ వర్చువల్ లోక్ అదాలత్ కు బ్లూ జీన్స్ ద్వారా హాజరు కావాలని వారి కక్షిదారులు కూడా నిబంధనలు పాటించే విధంగా చూడాలని ఛైర్మన్ కోరారు.

## ఫీజుల విషయంలో నేడు తల్లిదండ్రులతో జూమ్ సమావేశం

విశాఖపట్నం : ఫీజుల చెల్లింపు విషయంలో వివిధ పాఠశాలల అనుసరిస్తున్న తీరు విషయంలో తల్లిదండ్రులు ఏ విధంగా స్పందించాలి అనే అంశంపై నగరంలోని వివిధ ప్రముఖ పాఠశాల తల్లిదండ్రులతో జూమ్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి తెలిపారు. 27వ ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు ఈ సమావేశం నిర్వహిస్తున్నామని విశాఖ నగరంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన తల్లిదండ్రులంతా ఈ సమావేశంలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ డీఈవో సూచించిన ప్రకారం ట్యూషన్ ఫీజు మాత్రమే చెల్లించాలని నిబంధన పలు విద్యా సంస్థలు తుంగలో తొక్కి తమకు నచ్చిన విధంగా ఫీజులను ఇష్టానుసారంగా వసూలు చేయడానికి విద్యార్థుల తల్లిదండ్రుల పై ఒత్తిడి తెస్తున్న తరుణంలో ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంటుంది అని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులంతా ఏకతాటిపైకి వచ్చి ఈ ఫీజుల కట్టడి విషయంలోనూ ప్రభుత్వ నియమ నిబంధనలు కచ్చితంగా అమలు చేసే విషయంలోనూ తగిన విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ జూమ్ సమావేశంలో పాల్గొనే వారు ఈ కింద పేర్కొన్న ఐడి లింక్ ద్వారా సమావేశంలో పాల్గొనవచ్చని సన్ మూర్తి వెల్లడించారు. మీటింగ్ : 6201317329 పాస్‌కోడ్ : 8309832700

## చీడిగుమ్మల మసీదులో

# ముస్లిం మైనార్టీల సమావేశం



గొలుగొండ : గొలుగొండ మండలం చీడిగుమ్మల మసీదులో శనివారం ముస్లిం మైనార్టీల సమావేశాన్ని గొలుగొండ మండల వైసిపి సీనియర్ నాయకులు సుర్ల గిరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ముస్లిం మైనార్టీ కన్వీనర్ షేక్ బషీర్‌ఉన్నిషాబేగం(చోటీ) మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని మీరు వినియోగించుకోవాలన్నారు. బ్యాంక్ నుంచి రుణాలు గానీ, మరే ఇతర పథకాల గురించి కానీ తెలియజేస్తే మీకు ప్రతీది అమలయ్యే విధంగా చూస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ గా ఎల్లవేళలా భావిస్తాను

**కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు**




విశాఖపట్నం : మానవ సేవే మాధవ సేవ గా ఎల్లవేళలా భావిస్తానని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. శనివారం 32వ వార్డు పరిధిలోని అల్లిపురం చలువతోటకు చెందిన నలభైఒక్క సంవత్సరాల కొన్న క్రాంతికిరణ్ కుమార్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందిన కారణంగా సదరు కుటుంబానికి అంతిమ సంస్కారాల నిమిత్తం నాగరాజు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుంచి పేదలకు సహాయపడుతున్నానని భవిష్యత్తులో కూడా తన సహాయాన్ని కొనసాగిస్తానని చెప్పారు. అవకాశమున్న ప్రతి ఒక్కరూ పేదలకు సహాయం చెయ్యాలని నాగరాజు కోరారు.

# భూ బకాసురుడు పై చర్యలు చేపట్టాలి



అనకాపల్లి : భూ బకాసురుడు పై చర్యలు చేపట్టాలని కోరుతూ శనివారం కొండ కొప్పాక గ్రామానికి చెందిన బాధితురాలు చిలక లక్ష్మి తాసిల్దార్ శ్రీనివాసరావుని కోరింది. కొండ కొప్పాక రెవెన్యూ పరిధి సౌత్-2లో తనకు ఒక ఎకరా భూమి ఉందని, అయితే 1985లో ఆ భూమిని 31 సెంట్లు రోడ్డు విస్తరణకు తీసుకున్నారని, మిగిలిన 61 సెంట్ల భూమిలో వరి పంట సాగుచేస్తున్నామన్నారు. అయితే గత పదేళ్లుగా ఆరోగ్యం సరిగా లేనందున, వ్యవసాయం చేయలేక తన భూమిలో సరుగుడు తోట వేస్తూ దానిపై వచ్చిన ఆదాయంతో జీవనం సాగిస్తున్నానని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే తన భూమి పక్కనే ఉన్న భూస్వామి, భూబకారుడుతో చేతులు కలిపి గత నెల 27న సరుగుడు తోట నరికించి, అక్రమంగా తన భూమిలో ప్రహరీ నిర్మిస్తున్నాడని ఆరోపించారు. పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని, గెడ్డ పోరంబోకు భూమిని సుమారు 2 ఎకరాలు ఆక్రమించుకుంటున్నాడని, ఇవన్నీ జాతీయ రహదారి పక్కనే జరుగుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదన్నారు.

ఇప్పటికైనా భూబకాసరుడుపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరింది.

### పంట సేకరణకు పటిష్ఠ కసరత్తు

కాకినాడ : ప్రస్తుత సీజన్‌లో రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే) వద్దే రైతుల నుంచి పంట ఉత్పత్తులను సేకరించేందుకు పటిష్ఠ ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా, వారికి ఎలాంటి నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. శనివారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి పంట సేకరణ కమిటీ (డీఎల్‌పీసీ) సమావేశం జూమ్ కాన్ఫరెన్స్‌ద్వారా జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి ఏయే పంట ఉత్పత్తులను సేకరించాలనే దానిపై జాయింట్ కలెక్టర్ అధికారులతో చర్చించారు. మొక్కజొన్న విషయంలో పంట ఎక్కువగా ఉన్న వై.రాయవరం, మారేడుమిల్లి, జగ్గంపేట మండలాల్లో సేకరణపై ప్రత్యేకంగా దృష్టిసారించాల్సి ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్టోబర్ 1 నుంచి రైతులు పంట ఉత్పత్తులకు సంబంధించి గ్రామ వ్యవసాయ సహాయకుల (వీఏఏ) ద్వారా నమోదు చేయించుకోవాలని తెలిపారు.

# ఆర్‌డబ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగులకు జీతాలు విడుదల

## - డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు



శ్రీకాకుళం : గ్రామీణ నీటి సరఫరా విభాగం లోని టెస్టింగ్ ల్యాబ్ సిబ్బంది మూడు నెలలకు సంబంధించి జీతాల విడుదలకు కృషి చేసిన ఉప ముఖమంత్రి, రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణ దాస్ కు సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్డబ్ల్యూఎస్ ల్యాబ్ కాంట్రాక్ట్ ఎంప్లాయ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పతివాడ ఒక ప్రకటన విడుదల చేస్తూ తాము గత ఎనిమిది నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇంకా ఏప్రిల్ నుండి కొనసాగింపు ఉత్తర్వుల కోసం ఎదురు చూస్తున్నామని, ఈ దశలో తమ సమస్యల పై ఈ నెల 12వ తేదిన ఉప ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. దీని పై అయన స్పందించి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తో మాట్లాడి సత్వరమే మూడు నెలల జీతాలు మంజూరు చేయించారని చెప్పారు. కొనసాగింపు ఉత్తర్వులు కూడా త్వరలోనే ఇచ్చేందుకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారని అన్నారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన డిప్యూటీ సీఎంకు కాంట్రాక్ట్ ఎంప్లాయ్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గం, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## పీజీ సెట్ పరీక్షలకు

# ఏర్పాట్లు పూర్తి

అమరావతి : ఏపీ పీజీ సెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పీజీ సెట్ పరీక్షలు జరుగుతాయని పీజీ సెట్ కన్వీనర్ పీ శ్రీనివాసరావు తెలిపారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పీజీ సెట్ కోసం 13 పరీక్షలు మూడు రోజుల పాటు జరగనున్నాయని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

పీజీ సెట్‌కు 28,726 మంది హాజరవుతున్నారని, వీరిలో పురుషులు 16,607, మహిళలు 12,119 మంది ఉన్నారని తెలిపారు.

ఉదయం పరీక్ష రాసే వారికి 8:30 నుంచి 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, మధ్యాహ్నం పరీక్ష రాసే వారికి 1:30 వరకు అనుమతి ఉంటుందని చెప్పారు. పరీక్ష ప్రారంభమైన తరువాత ఒక నిమషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని స్పష్టం చేశారు. కోవిడ్ నేపథ్యంలో పరీక్ష రాసే వారు మాస్క్ తప్పని సరిగా ధరించాలన్నారు.

## లక్ష్మీ నృసింహ స్వామి కొండ ఘాటురోడ్డుకు శంఖుస్థాపన చేసిన పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : భీమిలి పర్యాటక రంగం అభివృద్ధి తోనే కాకుండా భీమిలి అన్నివిధాలుగా అభివృద్ధి పధంలో ముందుకు సాగుతోంద నీ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి.శ్రీనివాస రావు అన్నారు. శనివారం లక్ష్మీ నృసింహ స్వామి కొండకు ఘాటు రోడ్డుకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నృసింహస్వామి కొండకు ఘాట్ రోడ్డు నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ నుండి రూ.75 లక్షలు నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందకరం అని అన్నారు. ఈ రోడ్డు భక్తులకు ఎంతగానో ఉపయోగపడు తుందని చెప్పారు. తెలిపారు. ఈ కార్య క్రమంలో 3వ వార్డు వైసీపీ అభ్యర్థిని మైలపల్లి భారతి, 4వ వార్డు అభ్యర్థి దౌలపల్లి కొండబాబు, 2వ వార్డు అభ్యర్థి శిల్ల సరళారాణి, నాయకులు. అల్లిపిల్లి నర్సింగ రావు, వాసుపల్లి కొండబాబు, మైలపల్లి షణ్ముఖరావు , వాసు రాజు, అధికారులు ఈశ్వరరావు, గోవిందరావు, ఆలయ ఈ.ఓ ఎన్.ఎల్.ఎన్ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చ కులు రొంపిచర్ల శింగరాచార్యులు, కృష్ణమా చార్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముంచెత్తుతున్న భారీ వర్షాలు

**ఎడతెరిపిలేని వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**
**పంటలకు కూడా భారీ నష్టం**
**కర్నూలు జిల్లా పాలేరువాగు వంతెనపై ప్రవహిస్తున్న వరద నీరు**

కర్నూలు/ప్రకాశం/గుంటూరు: ఏపీవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. పంటలకు కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. వాగులు, లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. కర్నూలు జిల్లాలో భారీ వర్షాల కారణంగా పంట నష్టంతో పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అత్యధికంగా బండి ఆత్మకూరు మండలం లో 180.6 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. మహానంది - గాజులపల్లి మధ్య పాలేరు వాగు వంతెనపై నుండి ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నంద్యాల - భీమవరం మధ్య వక్కిలేరు వాగు పొంగి పొర్లడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. గడివేముల మండలం కోరటమద్ది వద్ద వాగు పొంగిపొర్లడంతో గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

వైఎస్సార్ జిల్లా: పెద్దముడియం మండలంలో కుందూ ప్రవాహం పెరుగుతుంది. లోతట్టు గ్రామాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు దండోరా వేయించారు. నెమలిదిన్నె, బలపనగుడూరు, చిన్నముడియం, సిరిపాల దిన్నే, గర్శలూరు, ఉప్పలురు, పెద్దముడియం గ్రామాలకు వరద ముప్పు పొంచి ఉంది. పోరుమామిళ్ళ, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాల్లో రాత్రి నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తుంది. పోరుమామిళ్ళ మండలంలో నాగలకుంట్ల, బూరగమానుపల్లె చెరువులు పూర్తిగా నిండుకున్నాయి. గోపవరం మండలం మడకల వారిపల్లె రాచెరువుకు భారీగా వర్షపు నీరు చేరింది. ఐదేళ్ల తర్వాత చెరువుకు నీరు చేరడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గుంటూరు జిల్లా: జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రొంపిచర్ల మండలం మునమాక, తుంగపాడు వద్ద వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. నరసరావుపేట వైపు రాకపోకలు బంద్ అయ్యాయి. తుళ్లూరు మండలం పెదపరిమి వద్ద కొట్టేళ్ల వాగు పొంగడంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు.



ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్ససత్యనారాయణని విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం గౌరవపూర్వకంగా కలుసుకున్న నరసన్న పేట నియోజకవర్గ యువ నాయకుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య (చిన్నబాబు) అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

# మద్యం షాపుల లైసెన్సు రెన్యువల్

అమరావతి : ఈ నెలాఖరుతో మద్యం పాలసీ ముగుస్తున్నందున ప్రస్తుతమున్న 2,934 ప్రభుత్వ మద్యం దుకాణాలకు ఏడాది పాటు లైసెన్సు రెన్యువల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో మద్యపానంతో కలిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ శుక్రవారం జీవో జారీ చేశారు.

గతేడాది అక్టోబర్ 1న ప్రకటించిన పాలసీలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రభుత్వమే రిటైల్ మద్యం దుకాణాలను నిర్వహించేలా ఏడాదికి లైసెన్సు జారీ చేశారు. అప్పట్లో ఉన్న 4,380 షాపులను 33 శాతం తగ్గించడంతో ప్రస్తుతం ప్రభుత్వ ఆధ్వర్యంలో 2,934 షాపులు నడుస్తున్నాయి. వీటికి వచ్చే ఏడాది సెప్టెంబర్ నెలాఖరు వరకు లైసెన్సులను జారీ చేస్తారు. 2,934 షాపులను మాత్రమే నిర్వహించాలి. ఈ సంఖ్య పెరగకుండా వాక్ ఇన్ షాపులు (ఎలైట్ షాపులు) ఏర్పాటుకు అనుమతించింది.

జాతీయ రహదారుల వెంబడి మద్యం అమ్మకాలపై సుప్రీంకోర్టు నిబంధనలు గట్టిగా అమలుపరచాలి. తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి అలిపిరి వరకు, వయా ఆర్టీసీ బస్టాండ్, లీలామహల్ సర్కిల్, నంది సర్కిల్, విష్ణు నివాసం, శ్రీనివాసం, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్వీఆర్ఆర్ ఆస్పత్రి, స్విమ్స్ ఆస్పత్రి వరకు మద్యం షాపులకు అనుమతి లేదు. ఏపీఎస్‌బీసీఎల్ ఆధ్వర్యంలో ఈ మద్యం షాపులు నడుస్తాయి. మద్యం షాపుల్లో ట్రాక్ అండ్ ట్రేస్ విధానం అమలయ్యేలా చూడాలి. దీనివల్ల అవకతవకలు జరగడానికి అవకాశం ఉండదు.

# 9 మంది పోలీసులపై చార్జిషీట్

చెన్నై: తమిళనాడులో సంచలనం సృష్టించిన తండ్రీకొడుకులు జయరాజ్, బెనిక్స్ కస్టడీ డెత్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) చార్జిషీట్ దాఖలు చేసింది. సత్తాన్‌కులం పోలీస్ స్టేషన్ హౌజ్ ఇన్‌చార్జ్ సహా తొమ్మిది మంది పోలీసుల పేర్లను అభియోగపత్రంలో చేర్చింది. ఎస్ శ్రీధర్, కె.బాలకృష్ణ, పి.రఘుగణేష్, ఏఎస్ మురుగన్, ఎ. సమదురై, ఏఎమ్ ముత్తురాజ, ఎస్. చెల్లాదురై, థామస్ ఫ్రాన్సిస్, ఎస్.వేల్‌ముత్తు తదితరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొంది. ఈ మేరకు మధురై కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేసింది.

ఈ కేసులో అరెస్టైన స్పెషల్ సబ్ ఇన్స్‌పెక్టర్ పాల్‌దురై ఇటీవలే కరోనాతో మృతి చెందినట్లు సీబీఐ వెల్లడించింది. కాగా లాక్‌డౌన్ నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలతో తూత్తుకుడి జిల్లా కోవిల్ పట్టి సమీపంలోని సత్తాన్‌కుళానికి చెందిన తండ్రీకొడుకులు జయరాజ్(59), బెనిక్స్(31)లను అరెస్టు చేసిన పోలీసులు.. వారిని చిత్ర హింసలు పెట్టడంతో మరణించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో అనేక పరిణామాల అనంతరం ఈ కేసు సీబీఐ చేతికి వచ్చింది. ఈ క్రమంలో జూలై 7న సీబీఐ రెండు కేసులు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టింది.

# పరిశ్రమలపై సర్వే అక్టోబరు 15 లోగా పూర్తి చేయాలి

**గ్రామీణ ప్రాంతంలో ఎంపిడిఓలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లకు సర్వే బాధ్యతలు**
**జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్**



విశాఖపట్నం : జిల్లాలో ఉన్న వివిధ పరిశ్రమలపై సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర పరిశ్రమ సర్వే-2020 పై శనివారం జి.వి.ఎం.సి. సమావేశ మందిరంలో పరిశ్రమల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని సుమారు 11 వేల పరిశ్రమలపై సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిలో దాదాపు 7 వేలు తయారీ

పరిశ్రమలు ఉన్నాయని, 144 భారీ పరిశ్రమలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, పట్టణ ప్రాంతాల్లో వార్డు అమెనిటీ సెక్రటరీలతో ఈ సర్వేను చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు జిల్లాలో 30 మంది లీడ్ ఆఫీసర్స్ ఎంపిక చేసి, ఈ నెల 28వ తేదీ నుండి శిక్షణా తరగతలు నిర్వహించి సర్వే ప్రారంభిస్తారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఎంపిడిఓలు, పట్టణ ప్రాంతంలో మున్సపల్ కమీషనర్లకు ఈ బాధ్యతలు అప్పగింపబడుతుందని, పరిశ్రమల ఎస్టేట్ లలో ఎపిఐఐసి అధికారులు, జిల్లాలోని ఇతర ప్రాంతాలలో పరిశ్రమల శాఖాధికారులు పర్యవేక్షణాధికారులుగా నియమించినట్లు చెప్పారు. జిల్లా మొత్తంగా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, స్కిల్ డెవలప్ మెంట్ అధికారులుఈ సర్వేను పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. సర్వే కోసం వచ్చిన అధికారులకు కావలసిన పూర్తి సహాయ, సహకారాలను అందించి సహకరించవలసినదిగా పరిశ్రమల యజమాన్యాలకు జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ విజ్ఞప్తి చేశారు. ఈ సర్వే ద్వారా పరిశ్రమల నుండి సేకరించిన సమాచారమును గోప్యంగా ఉంచబడుతుందని పేర్కొన్నారు. ఈ సర్వేను అక్టోబరు 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జివియంసి కమీషనర్ జి. సృజన, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్-(ఆసరా) గోవిందరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఎ.రామలింగేశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ బాలు అంత్యక్రియలకు మంత్రి అనిల్‌కుమార్



చెన్నై: గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం భౌతికకాయానికి నేడు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఎస్పీ బాలు అంత్యక్రియలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్పీ భౌతిక కాయానికి నివాళులర్పించి.. కుమారుడు ఎస్పీ చరణ్‌ను ఓదార్చారు. అనంతరం సాక్షితో మాట్లాడుతూ.. 'నెల్లూరులో గానగంధర్వుడికి తగిన స్థాయిలో జ్ఞాపకం ఏర్పాటుకు సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తాము. ఆయన లేని లోటు ఎవరూ పూడ్చలేనిది. ఆయన నెల్లూరు వాసి కావడం నెల్లూరు వ్యక్తిగా గర్వపడుతున్నాం. అన్ని భాషలలో అన్నివేల పాటలు పాడిన వ్యక్తి ఎవరూ లేరు, ఇక ఉండబోరు.

బాలు కుటుంబానికి సీఎం వైఎస్ జగన్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తరపున ఘన నివాళి అర్పించాము' అని మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిలు కూడా ఎస్పీ బాలుకు పార్థివ దేహానికి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. కాగా.. తిరువళ్లూరు జిల్లా తామరపాక్కంలోని ఎస్పీబీ గార్డెన్స్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఎస్పీబీ భౌతిక కాయాన్ని ఫామ్‌హౌస్‌లో అభిమానుల సందర్శనార్థం ఉంచారు. గాన గంధర్వుడు బాలును చివరిసారిగా చూసేందుకు అభిమానులు, తమిళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు తరలి వస్తున్నారు. శనివారం ఫామ్‌హౌస్‌లోనే ఉదయం 10.30 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com